


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 149 | కర్నూలు | శనివారం, 14 అక్టోబర్ 2023 | పేజీలు 08 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari



## అధికారం ఎవరిదో తేల్చే స్వింగ్ సీట్లు

**జైపూర్, అక్టోబర్ 13(శ్రీచక్ర) :**

ఇటీవలి కాలంలో రాజస్తాన్ ప్రజలు వరుసగా రెండుసార్లు ఏ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టిన దాఖలాలు లేవు. కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరాటంతో చెరో అయిదేళ్లు అధికారాన్ని పంచుకుంటున్నాయి. పార్టీ విజయాల్లో స్వింగ్ స్థానాలే కీలకంగా మారి అధికారంలోకి ఎవరు రావాలో నిర్ణయిస్తున్నాయి. గత దశాబ్ద కాలంలో ఈ స్వింగ్ స్థానాల్లో ఏ పార్టీకి ఎలా ఉంది ? ఈ సారి ఓటర్లు ఎవరి వైపు ఉండబోతున్నారనేది ఆసక్తిని రేకిస్తోంది. రాజస్తాన్‌లో 200 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 166 నియోజకవర్గాల్లో ఓటరు నాడి పట్టుకోవడం కష్టంగా మారింది. ప్రతీసారి ఆ నియోజకవర్గాల్లో ప్రజలు పార్టీని మార్చేస్తూ ఉంటారు. ఈ నియోజకవర్గాల్లో గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌పై బీజేపీ తన పట్టు ప్రదర్శిస్తోంది. ప్రజల రాజకీయ ప్రాధాన్యా లేంటో తలపండిన రాజకీయ నాయకులకి కూడా అంతుపట్టడం లేదు. 2008లో బీజేపీ ఆధిక్యం ప్రదర్శించినా 2018లో కాంగ్రెస్ అనూహ్యంగా పుంజుకున్నప్పటికీ స్వింగ్ స్థానాలు మాత్రం రాజస్తాన్ రాజకీయాల్లో వైల్డ్ కార్డులుగా మారాయి. 2018లో స్వింగ్ స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర పార్టీలు కూడా తమ ఉనికిని చాటాయి. ఎవరి ఊహకు అందని విధంగా 12 నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధిస్తే, బీఎస్పీ రెండు స్థానాలు, సీపీఎం ఒక్క స్థానాన్ని దక్కించు కున్నాయి. స్వింగ్ స్థానాల్లో ఓటరు ఒక్కోసారి ఒక్కో రకంగా తీర్పు ఇస్తూ ఉండడంతో ఆ నియోజ కవర్గాలపై దృష్టి పెట్టడం రాజకీయపార్టీలకు అనివార్యంగా మారింది. ఎన్నికల వ్యూహాలన్నీ ఆ స్థా నాల ప్రాధాన్యాలకనుగుణంగానే రచిస్తున్నాయి. ఆ నియోజకవర్గాల్లో ఓటర్లను ఆకట్టుకునేలా వ్యూ హాలు రచించడం అత్యంత కీలకంగా మారింది. ఈ స్థానాల్లో వచ్చే ఫలితాలే రాష్ట్ర రాజకీ యాలను మలుపు తిప్పుతుంటాయి. 2008, 2013, 2018 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే భారతీయ జనతా పార్టీ 28 నియోజకవర్గాల్లో వరుసగా నెగ్గుతూ వస్తోంది. కాంగ్రెస్ పార్టీకి అయిదు స్థానాల్లో వరుసగా విజయం సాధిస్తూ వచ్చింది. 2008లో స్వింగ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా నిలిస్తే 2013 ఎన్నికల నాటికి బీజేపీ పూర్తిగా తన పట్టు బిగించింది. ఇంచుమించుగా క్లీన్ స్వీప్ చేసింది. గత ఎన్నికల నాటికి కాంగ్రెస్ మళ్లీ పుంజుకున్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థులు అధికంగా విజయం సాధించడం చూస్తుంటే ఓటర్లు స్థానిక అంశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. దీంతో కాంగ్రెస్, బీజేపీ ఈ సారి ఈ స్వింగ్ స్థానాల్లో పట్టు బిగించి అధికారం దక్కించుకోవాలని తహతహలాడుతున్నాయి.



## మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రియాంక బిజీ

**మాండ్లా, అక్టోబర్ 13(శ్రీచక్ర) :**



మధ్యప్రదేశ్‌లో 12వ తరగతి వరకు ఉచిత విద్య అందిస్తామని, స్కూలు పిల్లలకు అలవెన్స్‌లు కూడా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఆదివాసీ ప్రాంతంలో ఉన్న మాండ్లా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక పాల్గొన్నారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే పఢో- పఢావో పథకం కింద 12వ తరగతి వరకు ఉచిత విద్యతో పాటు 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకి నెలకి రూ.500, 9,10 తరగతి విద్యార్థులకి నెలకి వెయ్యి రూపాయలు, 11, 12 తరగతి విద్యార్థులకి నెలకి రూ.1500 ఇస్తామన్నారు. రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రియాంక గాంధీ పునరుద్ఘాటించారు. ఆదివాసీలు, ఇతర వెనుక బడిన వర్గాల వారికి జనాభాలో తమ నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు రావడం లేదన్నారు. అందుకే కులగణన చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. 'బిహార్‌లో ఇటీవల రాష్ట్రంలో కులగణన నిర్వహిస్తే జనాభాలో 84 శాతం ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలు ఉన్నారని తేలింది. కానీ ఉద్యోగాలు చేస్తున్న వారి లో వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సి ఉన్నప్పటికీ కేంద్రం పట్టించుకోవడం లేదు' అని ప్రియాంక అన్నారు.

# చంద్రబాబుపై స్టెరాయిడ్లు

## ప్రయోగించేందుకు ప్రభుత్వం యత్నం : నారా లోకేశ్

- చంద్రబాబు ఏమైనా జరిగితే జగన్‌దే బాధ్యత

**అమరావతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తన తండ్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అనారోగ్యంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుపై స్టెరాయిడ్లు ప్రయోగించేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని నారా లోకేష్ అన్నారు. ప్రభుత్వ వైద్యులు, జైలు యంత్రాంగం వాస్తవాలు దాస్తోందన్నారు. చంద్రబాబుకి ఏదైనా హాని జరిగితే, అందుకు సీఎం జగన్మోహన్ రెడ్డిదే బాధ్యత అన్నారు. చంద్రబాబు ప్రాణాల పట్ల దురుద్దేశంతో కుట్రలు పన్నారని లోకేష్ ఆరోపించారు. జైల్లో ఆయనకు తగిన భద్రత లేనందున ఆయన ఎంతో ప్రమాదంలో ఉన్నారన్నారు. దోమలు, కలుషిత నీరు, బరువు తగ్గడం, ఇన్‌ఫెక్షన్‌లు, అలర్జీలు ఉన్నా సకాలంలో వైద్య సహాయాన్ని అందించట్లేదని వాపోయారు. చంద్రబాబు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని నారా లోకేష్ తెలిపారు.



## సామాన్యుడైనా, వీవీఐపీ అయినా.. జైల్‌లో ఒకే విధంగా చూస్తారు

- ఏపీ మంత్రి మేరుగు నాగార్జున

**అమరావతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

సామాన్యుడైనా, వీవీఐపీ అయినా.. జైల్‌లో ఒకే విధంగా చూస్తారు అని ఏపీ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. రోగాలు రాకుండా ఎవరైనా ఉంటారా? అని, వస్తే టాబ్లెట్ వేసుకోవడమే అని విమర్శించారు. కష్టపడి పని చేసే వారి గురించి మాట్లాడడం మానేసి.. దొంగల గురించి బాధపడుతున్నారా? అని మంత్రి నాగార్జున ఎద్దేవా చేశారు. విజయవాడలో మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రి మేరుగు నాగార్జున.. టీడీపీ అధినేత నారా చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'రోగాలు ఎవరికైనా రాకుండా ఉంటాయా?.. రోగాలు వస్తే టాబ్లెట్ వేసుకోవడమే. సామాన్యుడైనా, వీవీఐపీ అయినా జైల్‌లో ఒకే విధంగా చూస్తారు. కష్టపడి పని చేసే వాళ్ల గురించి మాట్లాడ్డం మానేసి దొంగల గురించి బాధపడుతున్నారా?. దేశంలో ఎక్కడా లేని విధానంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నం. 80 అడుగుల పెడస్టల్..125 అడుగుల విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం. అందుకు 400 కోట్లకు పైనే ఖర్చు చేస్తున్నాం. 100 కోట్లతో పెడతామని గత ప్రభుత్వం చెప్పింది కానీ చేయలేదు. ప్రభుత్వ పథకాలు ఎలా అమలు చేస్తున్నారో అలాగే విగ్రహ నిర్మాణం చేపడుతున్నాం. రాష్ట్రంలో అంబేద్కర్ ఆలోచన అమలు అవుతుంది' అని అన్నారు. ముళ్ల పొదల్లో అంబేద్కర్ విగ్రహం పెడతామని గత ప్రభుత్వం చెప్పిందని దేవాదాయ శాఖామంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఏపీ సీఎం వైఎస్ జగన్ 10 మందికి తెలిసే విధంగా విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని, త్వరలోనే విగ్రహ ఆవిష్కరణ జగన్ చేస్తారని సత్యనారాయణ తెలిపారు.

## మంత్రి బొత్సను సీఎంఓ మిస్ లీడ్ చేస్తోంది

- ఈటీఎస్ సంస్థతో జరిగిన ఒప్పందం గురించి తెలుసా..?
- టోఫెల్ తప్పిదాలపై ఆధారాలతోనే మాట్లాడుతున్నాం
- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



2

## కోడి కత్తి కేసు విచారణ 27కు వాయిదా

**విశాఖపట్నం,అక్టోబర్13(శ్రీచక్ర) :**

కోడి కత్తి కేసు విచారణ ఈ నెల 27కు వాయిదా పడింది. కోడికత్తి శ్రీను తరుపున న్యాయవాది సలీం వాదించారు. కేసు వాయిదా పడిన అనంతరం సలీం మీడియాతో మాట్లాడుతూ కోడికత్తి శ్రీను, కోర్టులో జడ్జికి తన వాణిని వినిపించాడన్నారు. ఐదు సం వత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని నేరుగా జడ్జికి చెప్పాడన్నారు. పోలీసులు తన లాయర్‌తో కూడా మాట్లాడనివ్వకుండా అడ్డుకుంటున్నారనే విషయం కూడా జడ్జికి శ్రీను చెప్పాడని సలీం తెలిపారు. హైకోర్టులో జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై మా తరఫు నుంచి కూడా పిటిషన్ దాఖలు చేస్తున్నామన్నారు. 474 సీఆర్‌పీసీ ప్రకారం హైకోర్టులోనే వాదన వినిపిస్తామన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని కూడా అక్కడికే విచారణ హాజరయ్యాలా చేస్తామన్నారు. ఎన్ఐఏ కూడా ఈ కేసు విషయంలో తాత్సరం చేస్తోందని సలీం వెల్లడించారు.

## చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఏపీ గవర్నర్‌కు రఘురామ లేఖ

**అమరావతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

తెదేపా అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని ఎంపీ రఘురామకృష్ణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ ఏపీ గవర్నర్‌కు రఘురామ లేఖ రాశారు. డీహైడ్రేషన్, అలర్జీ సమస్యలతో చంద్రబాబు బాధపడుతున్నారని.. ఐదు కిలోల బరువు తగ్గారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. మరింత బరువు తగ్గితే కిడ్నీలు దెబ్బతినే పరిస్థితి వస్తుందన్నారు. చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. హానికరమైన స్టెరాయిడ్లు ఇస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నాయన్నారు. ఆయన ఆరోగ్యంపై దృష్టి సారించాలని గవర్నర్‌ను కోరారు. చంద్రబాబుకు వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మరో కొత్త డ్రామాకు తెర లేపిన టీడీపీ నాయకులు

- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి, అక్టోబర్13(శ్రీచక్ర):**



టీడీపీ నాయకులు మరో కొత్త డ్రామాకు తెర లేపారని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్యం విషమించిందని, ప్రాణాలకు ప్రమాదం ఉందని ప్రచారం మొదలు పెట్టారని ఆయన అన్నారు. ఈ ప్రచారం పరాకాష్టకు చేరిందన్నారు. ప్రభుత్వం స్టెరాయిడ్స్ ఇవ్వాలని చూస్తోందని లోకేష్ ట్వీట్ చేశాడని ఆయన తెలిపారు. ట్వీట్‌లో ప్రస్తావించిన ఇన్ఫెక్షన్లు, దోమలు, స్కిన్ సమస్యలు వంటివి ప్రస్తావించారని.. వీటిలో ప్రాణాంతకం ఏంటో అర్థం కాలేదన్నారు. నిన్నటి వరకు చంద్రబాబును 20 ఏళ్ళ యువకుడు అంటూ కీర్తించారని ఎద్దేవా చేశారు. చేసిన తప్పు మీద మాట్లాడాలన్నారు. జైలు ఏమైనా అత్తగారి ఇల్లా.. ఏసీలు కావాలని అడగటం విచిత్రంగా ఉందన్నారు. ప్రపంచంలోనే ఏకైక హక్కు చంద్రబాబుకే ఉండాలనే విధంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు జైల్లో ఒక కేజీ బరువు పెరిగారు కానీ.. 5 కేజీల బరువు తగ్గారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. మిగిలిన ఖైదీలు మనుషులు కారా అంటూ సజ్జల ప్రశ్నించారు. అవసరం లేనన్ని సదుపాయాలను కల్పించామన్నారు. స్నేహ బ్యారెక్ మొత్తం ఎందుకు ఖాళీ చేసి చంద్రబాబు కోసమే కేటాయించామని ఆయన పేర్కొన్నారు. బరువు తగ్గారు అంటే ఆయన భార్య భోజనంలో ఏం కలుపుతున్నారో అంటూ ప్రశ్నించారు. ఇంటి దగ్గరి నుంచి వస్తున్న భోజనంలో ఏమైనా కలిపి కొంచెం అనారోగ్యానికి గురయ్యేలా ప్రయత్నం చేసే అవకాశం ఉందన్నారు. అందుకే ఇంటి దగ్గర నుంచి వస్తున్న భోజనాన్ని కూడా పరీక్ష చేస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. తప్పు చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి కనుకే కోర్టు రిమాండ్ విధించిందని సజ్జల తెలిపారు. ప్రత్యేకంగా చంద్రబాబు కోసం వైద్య బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందన్నారు. లోకేష్ అమిత్ షాను కలవటంపై టీడీపీ రకరకాల డ్రామాలు వేస్తోందన్నారు. చంద్రబాబు అరెస్టు వెనక తాను లేనని వివరణ ఇచ్చేందుకు అమిత్ షానే లోకేష్‌ను పిలిచినంత హడావిడి చేస్తున్నారన్నారు. లోకేష్ ట్వీట్లు చూస్తే అమిత్ షా గోడకు తల కొట్టుకుంటారని సజ్జల అన్నారు. పురంధరేశ్వరి చంద్రబాబు ప్రతినిధిగా ఉన్నారని ఆయన ఆరోపణలు చేశారు. ఆ ఫోటోలో అమిత్ షా రిలాక్స్‌గా కూర్చుని ఉన్నారని.. కాస్త అటెన్షన్ ఇచ్చినట్లు కూర్చుని ఉంటే టీడీపీ ప్రొజెక్షన్ మరో రకంగా ఉండేదని ఎద్దేవా చేశారు. అమిత్ షా స్థాయికి చంద్రబాబు అక్కర లేదు. లోకేషే చాలు అన్నంతగా ప్రచారం చేసి ఉండేవాళ్లని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# సంపాదకీయం

## జిఎస్టీ వాతలు ఎన్నికల ఎజెండా కావాలి !

కోట్లాదిమంది హిందువులు పరమ పవిత్రంగా భావించే గంగాజలంపై కేంద్రప్రభుత్వం 18 శాతం జీఎస్టీ విధించాలనుకోవడం దారుణం కాక మరోటి కాదు. ఇది భారతీయులకే కాదు..కోట్లాదిగా ఉన్న ప్రపంచంలోని హిందువులకు కూడా అవమానకరమైన నిర్ణయంగా చూడాలి. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దోపిడీకి, కపటత్వానికి ఇది పరాకాష్ఠ. గంగ మనకు పరమపవిత్ర నది. గంగాజలం అంతకన్నా పరమపవిత్రం. జీవితం లో ఒక్కసారయినా గంగా స్నానం చేయాలని, గంగతీర్థం పుచ్చుకోవాలని హిందువులు భావిస్తారు. సాధారణ హిందువుకు పుట్టుక నుంచి మరణం వరకూ తల్లి గంగానది ప్రాధాన్యం సాటిలేనిది. అలాంటి గంగాజలంపైనే 18 శాతంజీఎస్టీ విధించాలనుకోవడం దుర్మార్గం. గంగాజలాన్ని ఆర్డర్ చేసి తెప్పించు కోవాలనుకునే వారికి ఇది భారమే. దీన్ని పట్టించుకుని నిలదీయాల్సిన తరుణం ఆసన్నమైంది. అయితే గంగాజలంపై జీఎస్టీ విధించటం లేదని పరోక్ష పన్నులు, కస్టమ్స్ సెంట్రల్ బోర్డు (సీబీఐసీ) 'ఎక్స్'లో వెల్లడించింది. అయితే నిప్పులేనిదే పొగరాదు. ఇప్పటికే పలు రకాల వస్తువులపై జిఎస్టీ విధించి ప్రజల నడ్డి విరుస్తోంది మోడీ ప్రభుత్వం. ఆరోగ్య బీమా, సాధారణజీవిత బీమా పథకాలపైనా జిఎస్సీ విధించడం సామాన్యులకు మోయలేని భారంగా మారింది. జిఎస్టీ తదితర పన్నులపై సమీక్షించాలి. అలాగే జిఎస్టీ వాయింపు అన్నది ఎన్నికల ఎజెండా కావాలి. ప్రజలంతా తమను నమ్ముతున్నారన్న భ్రమలో మోడీ జిఎస్టీ ద్వారా వేస్తున్న భారం ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. ఇప్పుడు జరుగబోతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో జిఎస్టీపై బిజెపిని ఆయా రాష్ట్రాల ప్రజలు నిలదీయాలి. మొత్తంగానే వివిధ రకాల జిఎస్టీ వాయింపులపై విపక్షాలు కూడా తమ వైఖరిని స్పష్టం చేయాలి. ఐదురాష్ట్రాల ఎన్నికల పక్రియ డిసెంబర్ మొదటి వారంలోనే ముగియనున్నది. ఐదు రాష్ట్రాల్లో నూ నవంబర్ నెలాఖరు లోపే పోలింగ్‌ను ముగించాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. బహుశా, డిసెంబర్‌లో ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశా లకు ఒక కీలకమైన ఎజెండాను మోదీ సర్కార్ నిర్ణయించుకుని ఉండవచ్చు. అంతకుముందే ప్రభుత్వ ఎజెండా ఏమిటన్నది ప్రజలు నిర్ణయించాలి. ఎక్కడికక్కడ జిఎస్టీపై ఇకనుంచి చర్చ జరగాలి. జిఎస్టీతో జరుగుతున్న వాతలపైనా చర్చించాలి. వివిధ రంగాల ద్వారా ప్రజలపై ఎలా భారం పడుతుందో చర్చించాలి. విపక్షాలు కావచ్చు..ఆయా రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కూడా దీనిపై ప్రజల్లో చర్చ చేయాలి. ఐదు రాష్ట్రాల్లోనూ అక్టోబర్ 9 నుంచి రెండు నెలల పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఫలితాలు ఎలావున్నా ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృష్టి ఇప్పటికే వచ్చే వేసవిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలపైనే ఉన్నదని చెప్పక తప్పదు. ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, నిర్వహణను ఆయన ఇప్పటికే 'మోదీ కేంద్రీకృత ఎన్నికలు'గా మార్చారు. అందువల్ల ఆయా రాష్ట్రాల్లో జిఎస్టీ వల్ల కలుగుతున్న అనర్థాలను చర్చించాలి. ఎక్కడిక్కడ బిజెపి నేతలను నిలదీస్తూ వారి అభిప్రాయాలను కూడగట్టాలి. ఇలా ఎన్నికల్లో ప్రజల బాధలను ప్రభుత్వానికి ఎజెండాగా చేయాలి. ప్రస్తుత ప్రచార సరళిని సార్వత్రిక ఎన్నికల వరకూ కొనసాగించాలి. జిఎస్టీ బాదుడు విషయంలో మోదీని ఢీకొనడంపై దృష్టి మరింతగా సారించాల్సి ఉంది. ఐదు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలకు ఒక వేళ విజయాలు లభించినా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జిఎస్టీపై వాటి వైఖరి ఏంటన్నది నిలదీయాలి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఈ అయిదు రాష్ట్రాల్లో ఓడిపోయింది. ఉత్తర భారతంలో హిందీ ప్రాంతాలైన మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం హస్తగతం చేసుకుంది. తెలంగాణలో కేసీఆర్ రెండవసారి అధికారానికి వచ్చారు. మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్‌నే యథాప్రకారం విజయం వరించింది. 2018లో మధ్యప్రదేశ్,

ఛత్తీస్గఢ్‌లలో అంతకు ముందు 15 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీజేపీని ఓడించినందుకు, రాజస్థాన్‌లో అధికారంలోకి వచ్చినందుకు కాంగ్రెస్ తనకు తిరుగులేదని భావించింది. కానీ మధ్యప్రదేశ్‌లో అధికారన్ని కాంగ్రెస్ నుంచి బిజెపి హస్తగతం చేసుకుంది. ఈ క్రమంలో మోడీ ఘన విజయాలపైన కాకుండా మోడీ వైఫల్యాలను ప్రజలు ఎజెండాగా చేసుకోవాలి. అప్పుడే మోడీ కళ్లు తెరిచి ప్రజలవైపు చూస్తారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై తప్పకుండా పడుతుంది. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీకి, ఈ ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలను కత్తిమీద సాములా ఎదుర్కోవాల్సిన పరిస్థితి రావాలి. ప్రజలు తము కట్టిన పన్నులతో అధికారంలో ఉన్న వారు సరదాలు తీర్చుకునే దుస్థితి పోవాలి. ఈ సారి 'ఇండియా' కూటమి సంఘటితం కావడంపై కాకుండా మోడీ జిఎస్టీ వాయింపులపై ప్రజలతో కలసి పోరాడాలి. కేవలం వివిధ రంగాలపై జిఎస్టీ ఎంతటి దుష్ప్రభావం చూపుతుందో చర్చించాలి. అప్పుడే వారి కూటమిన ప్రజలు నమ్ముతారు. బీజేపీకి ఎప్పటిలా మోదీ ఆకర్షణ, జాతీయ వాదం, హిందూత్వ, డబుల్ ఇంజన్ సర్కార్‌తో పాటు ప్రతిపక్షాల అవినీతి, కుటుంబపాలనపై విరుచుకుపడడం ప్రధాన అస్త్రాలుగా ఉన్నాయి. తాజాగా మహిళా రిజర్వేషన్‌ను ఉపయోగించుకోవడానికి కూడా ప్రయత్నిస్తోంది. కనుక ఇవి సమస్యలు కాదని, అసలు సమస్య ప్రజలపై భారం మోపుతున్న జిఎస్టీ అని నిరూపించాలి. ప్రజలు చైతన్యం కాకుంటే పాలకులు ఎప్పుడూ స్వారీ చేస్తూనే ఉంటారు. అలా జరక్కుండా ప్రజలు ఆలోచన చేయాలి. వారి తాయిలాలకు లొంగకుండా సమస్యలను ఎజెండాగా చేసుకుని ముందుకు సాగగలిగితే భారత ప్రజాస్వామ్యం మనగలుగుతుంది.

## ధనలక్ష్మినగర్ ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

- ఎకో కారు, రెండు తుపాకులు, 21 కేజీ గంజాయి, రెండు లక్షల నగదు స్వాధీనం

**తిరుపతి, శ్రీచక్ర :**

నగరంలోని ధనలక్ష్మినగర్ ఏటీఎం చోరీ కేసును రూరల్ పోలీసులు చేధించారు. రెండు లారీలు, మారుతీ ఎకో కారు, రెండు తుపాకులు, 21 కేజీ గంజాయి, రెండు లక్షల నగదును స్వాధీనం చేశారు. ఈ చోరీపై ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ దక్షిణాన ఏటీఎం చోరీలకు పాల్పడుతున్న హర్యానా గ్యాంగ్‌ను తొలిసారిగా అరెస్టు చేసినట్లు తెలిపారు. 8 మంది గ్యాంగ్‌లో 6 మందిని అరెస్ట్ చేశామని..మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. కేవలం 15 నిమిషాల్లో ఈ ముఠా ఏటీఎంను కొల్లగొడుతోందన్నారు. ఏటీఎం మిషన్ కటింగ్‌కు గ్యాస్‌తో పాటు ఆక్సిజన్ కలిపి మండించడంలో ముఠా ఆరితేరిందన్నారు. 13 కేసులలో ఈ ముఠా తప్పించుకొని తిరుగుతోందని..ముఠా సభ్యులు ఎవ్వరూ మొబైల్ ఉపయోగించరని చెప్పారు. ఇన్ఫార్మర్ల సహాయంతో నిందితుల సోషల్ మీడియా అకౌంట్లపై నిఘా ఉంచి అరెస్టు చేశామన్నారు. నిందితుల విచారణలో విజయనగరం, చింతామణి, చిక్కమంగళూరు, తుమకూరు ఏటీఎం దొంగతనాలకు పాల్పడినట్లు తేలిందన్నారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటకలో గంజాయి కొనుగోలు చేసి హర్యానాలో ఎక్కవ రేటుకు అమ్ముకునే వారన్నారు. నిందితులు ఏటీఎం చోరీ సొమ్ముతో ఒక లారీని కొనుగోలు చేశారన్నారు. అలాగే రెండు తుపాకులు,21 కేజీ గంజాయి, రెండు లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును చేధించిన చంద్రగిరి డీఎస్పీ డాక్టర్. యస్వంత్ టీంను ఎస్పీ అభినంచారు. జిల్లాలో చాలా ఏటీఎంల వద్ద కాపాలాదారులు లేరని... దానిపై బ్యాంకులకు, ఆర్బీఐకి లేఖ రాశామని ఎస్పీ పరమేశ్వరరెడ్డి వెల్లడించారు.

## చంద్రబాబు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

**అమరావతి, శ్రీచక్ర :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితిపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని వెల్లడి చేయకుండా ప్రభుత్వ వైద్యులపై పోలీసులు ఒత్తిడి పెట్టారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశమయ్యారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై తెలుగుదేశం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు సొంత డాక్టర్లను ఇప్పటి వరకు ప్రభుత్వం ఎందుకు సంప్రదించ లేదని ప్రశ్నించారు. చంద్రబాబు ఆరోగ్యం సరిగా లేదని డాక్టర్లు చెబుతామన్నా.. వద్దని పోలీసులు ఒత్తిడి తెచ్చారన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై వాస్తవాలు చెప్పొద్దని డాక్టర్లపై ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందని ఆరోపించారు. చంద్రబాబు వద్దకు ఆయన వ్యక్తిగత డాక్టర్ల బృందాన్ని పంపాలని డిమాండ్ చేశారు.

# మంత్రి బొత్సను సీఎంఓ మిస్ లీడ్ చేస్తోంది

- ఈటీఎస్ సంస్థతో జరిగిన ఒప్పందం గురించి తెలుసా..?
- టోఫెల్ తప్పిదాలపై ఆధారాలతోనే మాట్లాడుతున్నాం
- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**అమరావతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

మంత్రి బొత్స సత్యనారాయణపై జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సీరియస్ అయ్యారు. ఇవాళ నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రి బొత్సను సీఎంఓ మిస్ లీడ్ చేస్తోందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. టోఫెల్ విషయంలో తప్పులు జరుగుతున్నాయని మేం అలెర్ట్ చేస్తే.. అవగాహన పెంచుకోమని మంత్రి బొత్స మాకేదో చెప్పారన్నారు. మేం టోఫెల్ జరిగిన తప్పిదాలపై ఆధారాలతోనే మాట్లాడుతున్నామని ఆయన వెల్లడంచారు. అసలు మంత్రి బొత్సకు టొఫెల్ విషయంలో ఈటీఎస్ సంస్థతో జరిగిన ఒప్పందం గురించి తెలుసా..? టోఫెల్ పరీక్షల కోసం చేసుకున్న ఒప్పందం 54 పేజీలు ఉన్నాయని మంత్రి బొత్సకు తెలుసా..? అని నాదెంట్ల మనోహర్ ప్రశ్నించారు. అంతేకాకుండా.. 'ఈటీఎస్ సంస్థతో ఒప్పందంలోని వివరాలను మంత్రి బొత్సకు సీఎంఓ అందించిందా..? టొఫెల్ శిక్షణపై ఈటీఎస్ సంస?తో చేసుకున్న ఒప్పందంలోని అంశాలపై మంత్రి బొత్సను సీఎంఓ మిస్ లీడ్ చేసింది. సీనియర్ మంత్రి అయిన బొత్సను కూడా సీఎంఓ పక్కదారి పట్టించిందనేదే మా అభిప్రాయం. గ్యారెంటీ మినిమమ్ పర్చేజ్ క్లాజ్ కింద 1.06 కోట్ల మంది విద్యార్థులకు టోఫెల్ పరీక్షల్లో శిక్షణ ఇప్పించేలా ఒప్పందం చేసుకున్నారు. కానీ కేవలం 80 వేల మంది విద్యార్థులతోనే టోఫెల్ పరీక్షలు రాయిస్తామని మంత్రి చెబుతున్నారు. ఒక్కో విద్యార్థికి టోఫెల్ పరీక్షల కోసం రూ. 1000 ఖర్చు చేయబోతున్నారు. అసలు మూడో తరగతి విద్యార్థులకు టోఫెల్ పరీక్షల్లో శిక్షణ ఎందుకు..? విదేశాలకు వెళ్లే విద్యార్థులకు టోఫెల్ పరీక్ష రాస్తారు. అలాంటి పరిస్థితుల్లో మూడో తరగతి నుంచి పిల్లలకు టోఫెల్ పరీక్షలు ఎందుకు..?టోఫెల్ స్కోర్ వాలిడిటి రెండేళ్లు మాత్రమే ఉంటుందని ఈటీఎస్ సంస్థే చెప్పింది. టోఫెల్ శిక్షణ కోసం ఇచ్చే మెటీరీయల్ ఎలా ఉండాలి.. ఎలాంటి పేపర్ వాడాలనే అంశాన్ని కూడా ఈటీఎస్ సంస్థే ఫైనలైజ్ చేసేలా ఈటీఎస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. మేం టొఫెల్ శిక్షణలో తప్పిదాలను ప్రస్తావిస్తే.. మా పార్టీని బొత్స విమర్శిస్తున్నారు. వైసీపీకి అధ్యక్షుడెవరని ఎన్నికల సంఘం ప్రశ్నించింది.. మంత్రి బొత్స దీనికేమంటారు..? ఎన్నికల సంఘం వేసిన ప్రశ్నల ప్రకారం చూస్తే.. వైసీపీ తాడూ బొంగరం లేని పార్టీ. వైసీపీకి క్రియాశీలక సభ్యులే లేరు.. సభ్యత్వమే లేదు.' అని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు.

## తన ఎదుగుదల కోసం ముగ్గురి మహిళలను వదిలేశారు

**విజయవాడ,అక్టోబర్13(శ్రీచక్ర) :**

ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు అందరూ నిలదీయాలని జనసేన నేత పోతిన వెంకట మహేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తల్లిని, తోబుట్టువులను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. తన ఎదుగుదల కోసం వినియోగించుకుని ముగ్గురు మహిళల్ని వదిలేశారని అన్నారు. కన్న తల్లిని, తోడబుట్టిన చెల్లిని ఇంటిలో నుంచి గెంటేశారన్నారు. మరొక సోదరి సునీతను కూడా ఈరోజుకు కూడా కోర్టులు చుట్టూ తిప్పి ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. కుటుంబంలోని మహిళలను మోసం చేసినటువంటి జగన్మోహన్ రెడ్డి నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. విజయమ్మ తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డువస్తుందనే ఆమెను విశాఖలో 2014 ఎన్నికల్లో పోటీ చేయించి దగ్గర ఉండి ఓడించారని ఆరోపించారు. జగన్ అని తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డు వస్తుందనే కదా సొంత తల్లినీ కూడా తడి గుడ్డతో గొంతు కోశారని పోతిన వెంకట వ్యాఖ్యలు చేశారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను సత్కరించిన వీఆర్‌ఏ సంఘం నాయకులు

**అమరావతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను వీఆర్‌ఏ సంఘం నాయకులు కలిసి కృతజతలు తెలిపారు. రద్దు అయిన డీఏను పెంచి మరీ ఇస్తుండడంపై సీఎంను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ ప్రభుత్వం గతంలో వీఆర్‌ఏలకు ఇస్తున్న రూ. 300 డీఏను రద్దు చేసిన విషయం ఏపీజీఎఫ్ ప్రతినిధులు కొద్దిరోజుల క్రితం సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దానిని కొనసాగించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం.. రూ. 300 కు బదులుగా డీఏని రూ. 500 కు పెంచి మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఏపీజీఎఫ్ ఛైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో సీఎంని సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘ నాయకులు ధైర్యం, సత్యరాజ్, సుధాకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సమన్వయం.. సమరతత్వంతో..

- బీఆర్‌ఎస్‌ను విజయపథంతో నడిపిస్తున్న మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు
- ఇప్పటికే 64 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టివచ్చిన కృష్ణార్జునులు
- పార్టీలోని లోటుపాటులను సరిదిద్దుతున్న సమవుజ్జీవులు
- ప్రతిపక్షాలను మాటల తూటాలతో ముచ్చెమటలు పట్టించే సమర్థులు

**హైదరాబాద్, శ్రీచక్ర :** సమన్వయం.. సమరతత్వం రెండూ కలగలిసిన నేతలు వారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడం.. జనంతో మమేకం కావడం ఆ ఇద్దరికి ఉద్యమం నుంచి అబ్బిన విద్య. రాష్ట్రంలో మరేపార్టీకి లేని ఆయుధాలు వాళ్లు. యూత్ ఐకాన్, ?స్టైలిష్ పొలిటీషియన్ అని ఒకరిని, ఆరు అడుగుల బుల్లెట్, ట్రబుల్ షూటర్ అని మరొకరిని పార్టీ శ్రేణులు ఇష్టంగా పిలుచుకొం టారు. రాష్ట్ర ప్రజలు వీరిని కృష్ణార్జునులుగా సంభోదిస్తారు. వారే ఒకరు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, మరొకరు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు. అది ఉద్యమమైనా.. ఎన్నికలైనా ఇద్దరూ బరిలో దిగితే విపక్షాలకు ముచ్చెమటలేనని అనేక సందర్భాలు నిరూపించాయి. ఈసారికూడా కదనరంగంలోకి దూకి రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలను చుట్టివచ్చారు. అధినేత ఆలోచనలను కలిసి కట్టుగా జనాల్లోకి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేనాటికే రాష్ట్రమంతా ప్రచార సభలను నిర్వహించాలనే లక్ష్యానికి ఇప్పటికే చేరువలో ఉన్నారు. ఆగస్టు 21న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి నప్పటినుంచి మంత్రులిద్దరూ రాష్ట్రంలోని 64 అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టివచ్చారు. మంత్రుల సుడిగాలి పర్యటనలతో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా హ్యాట్రిక్ కొట్టాలన్న వజ్రసంకల్పం బీఆర్ఎస్ శ్రేణుల్లో తొణకిసలాడుతున్నది. బీఆర్ఎస్ శ్రేణుల సమరోత్సాహ ప్రదర్శనను చూసి కాంగ్రెస్, బీజేపీలు బెంబేలెత్తిపోతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ ఆలోచనను అక్షరాలా కార్యాచరణలో పెడుతూ ప్రజలను సమీకరిస్తూ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు కృష్ణార్జునుల్లా సమరశంఖం పూరించారు. ఎన్నికల షెడ్యూల్ కన్నా ముందే 50 నియోజక వర్గాలను చుట్టివచ్చారు. షెడ్యూల్ విడుదల తరువాత 14 నియోజకవర్గాలు ఇలా మొత్తం ఇప్పటి వరకు 64 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని పూర్తిచేశారు. చెన్నూరు వంటి నియోజకవర్గంలో వేర్వేరు సందర్భాల్లో ఇద్దరు మంత్రులు పర్యటించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాలు, భూమిపూజల్లో పాల్గొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు భూమిపూజలతో మంత్రి హరీశ్‌రావు, హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల్లో ఐటీ పార్కుల ప్రారంభోత్సవాలు, భూమిపూజలతో మంత్రి కేటీఆర్ ఎడతెరపిలేని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు, పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొంటూ పకడ్బందీ కార్యాచరణను అమలు చేస్తున్నారు. మంత్రి కేటీఆర్ ఈ నెల 2వ తేదీన చెన్నూరు, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేస్తే మంత్రి హరీశ్‌రావు ఈ నెల 6వ తేదీన మహేశ్వరం, జుక్కల్, నిజామాబాద్ రూరల్, కోరుట్ల, మానకొండూరు ఈ ఐదు నియోజకవర్గాలను చుట్టివచ్చారు. ఆత్మీయ సమ్మేళనాలు, 21 రోజుల దశాబ్ది ఉత్సవాలు, పోడుభూములకు అటవీ భూ యాజమాన్య హక్కు పత్రాల పంపిణీ, మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాలు బీఆర్ఎస్ పార్టీలో నయాజోష్‌ను నింపాయి. దేశానికే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్, మంత్రులపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నేతలు చేస్తున్న విషప్రచారాన్ని నియోజకవర్గాల్లో అన్ని స్థాయిల పార్టీ శ్రేణులు ఎక్కడిక్కడ తిప్పికొడుతున్నాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో జరిగిన ప్రగతి, 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి పట్టిన దుర్గతిని కండ్లకు కడుతూ ముందుకు దూసుకుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదిన్నరేండ్లకాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ.. సంక్షేమ ఫలాలు అనుభవించిన కుటుంబాలను నేరుగా కలుస్తూ బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి అధికారాన్ని చేపట్టాల్సిన అనివార్యతలను ప్రజలకు వివరిస్తున్నారు. అధికారమే పరమావధిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్, బీజేపీ కుట్రలను ప్రజలకు అర్థమయ్యేలా వివరిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీజేపీలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై చేస్తున్న ప్రచారంలో నిజానిజాలు తమకు తెలుసని, 'సద్దితిన్న రేవును మరువం' అని ప్రజలు బీఆర్ఎస్‌కు బాసటగా నిలుస్తున్నారు.

## చంద్రబాబు ప్రాణాలకు ముప్పు : నారా బ్రాహ్మిణి

**అమరావతి, శ్రీచక్ర :** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ప్రస్తుతం రిమాండ్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి ఆరోగ్య పరిస్థితిపై ఆయన కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జైల్లో చంద్రబాబు ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని చంద్రబాబు కోడలు నారా బ్రహ్మణి ట్విట్టర్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబును అపరిశుభ్రమైన జైల్లో నిర్బంధించడం హృదయ విదారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చంద్రబాబు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. చంద్రబాబు క్షేమం గురించి వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేసినందున ఆయనకు తక్షణ వైద్య సహాయం అవసరమన్నారు. చంద్రబాబుకు సకాలంలో వైద్యం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు 5 కేజీల బరువు తగ్గడం ఆయన కిడ్నీలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి కుటుంబసభ్యులమంతా తీవ్ర ఆందోళన చెందుతున్నామని నారా బ్రహ్మణి ట్వీట్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు ఒక్కొక్కటిగా కేసుల్లో ఊరట లభిస్తోంది. అంగళ్లు కేసులో చంద్రబాబుకు నేడు (శుక్రవారం) ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట దక్కింది. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. లక్షరూపాయలు పూచీకత్తుతో బెయిల్ మంజూరు చేసింది. కేసులో ఉన్న నిందితు లందరూ రూ.లక్ష చొప్పున పూచీకత్తు చెల్లించాలని ఆదేశించింది. కాగా.. మొన్న రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో చంద్రబాబుకు హైకోర్టులో తాత్కాలికంగా స్వల్ప ఉపశమనం లభించింది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంటుపై విచారణ ప్రక్రియను న్యాయస్థానం ఈ నెల 16 వరకూ నిలుపుదల చేసింది. పీటీ వారెంటు విషయంలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయవద్దని ఏసీబీ కోర్టుకు స్పష్టం చేసింది. పీటీ వారెంటు విధానంలో తప్పు జ్యుడీషియల్ కస్టడీలోఉన్న పిటిషనర్‌ను నేరుగా అరెస్టు చేసే ఉద్దేశం లేదని సీఐడీ తరఫున అడ్వకేట్ జనరల్(ఏజీ) ఎస్.శ్రీరామ్ లిఖితపూర్వకంగా సమర్పించిన హామీని న్యాయస్థానం రికార్డుచేసింది. విచారణను16వ తేదీకి వాయిదా వేసింది. ఇక నేడు అంగళ్లు కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ లభించడంలో టీడీపీ శ్రేణులు ఆనందంలో మునిగి తేలుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు వేర్వేరు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్లకు సంబంధించి నేడు (శుక్రవారం) కీలక విచారణలు జరుగుతున్నాయి. అంగళ్లు అల్లర్ల కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇస్తూ ఏపీ హైకోర్ట్ ఆదేశాలిచ్చిన నేపథ్యంలో మిగతా కేసులో ఏం జరగబోతోందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్, వాదనలు, కోర్టు వెలువరించబోయే తీర్పు సర్వత్రా ఉత్కంట నెలకొంది.

## కోడి కత్తి కేసు విచారణ 27కు వాయిదా

**విశాఖపట్నం, శ్రీచక్ర:**

అక్టోబర్13(ఆర్ఎన్ఎ): కోడి కత్తి కేసు విచారణ ఈ నెల 27కు వాయిదా పడింది. కోడికత్తి శ్రీను తరుపున న్యాయవాది సలీం వాదించారు. కేసు వాయిదా పడిన అనంతరం సలీం మీడియాతో మాట్లాడుతూ కోడికత్తి శ్రీను, కోర్టులో జడ్జికి తన వాణిని వినిపించాడన్నారు. ఐదు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని నేరుగా జడ్జికి చెప్పాడన్నారు. పోలీసులు తన లాయర్‌తో కూడా మాట్లాడనివ్వకుండా అడ్డుకుంటున్నారనే విషయం కూడా జడ్జికి శ్రీను చెప్పాడని సలీం తెలిపారు. హైకోర్టులో జగన్మోహన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై మా తరఫు నుంచి కూడా పిటిషన్ దాఖలు చేస్తున్నామన్నారు. 474 సీఆర్‌పీసీ ప్రకారం హైకోర్టులోనే వాదన వినిపిస్తామన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డిని కూడా అక్కడికే విచారణ హాజరయ్యేలా చేస్తామన్నారు. ఎన్ఐఏ కూడా ఈ కేసు విషయంలో తాత్సరం చేస్తోందని సలీం వెల్లడించారు.

## తన ఎదుగుదల కోసం ముగ్గురి మహిళలను వదిలేశారు

**విజయవాడ, శ్రీచక్ర :** ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు అందరూ నిలదీయాలని జనసేన నేత పోతిన వెంకట మహేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ తల్లిని, తోబుట్టువులను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. తన ఎదుగుదల కోసం వినియోగించుకుని ముగ్గురు మహిళల్ని వదిలేశారని అన్నారు. కన్న తల్లిని, తోడబుట్టిన చెల్లిని ఇంటిలో నుంచి గెంటేశారన్నారు. మరొక సోదరి సునీతను కూడా ఈరోజుకు కూడా కోర్టులు చుట్టూ తిప్పి ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. కుటుంబంలోని మహిళలను మోసం చేసినటువంటి జగన్మోహన్ రెడ్డి నేడు నీతులు చెబుతున్నారని విమర్శించారు. పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. విజయమ్మ తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డువస్తుందనే ఆమెను విశాఖలో 2014 ఎన్నికల్లో పోటీ చేయించి దగ్గర ఉండి ఓడించారని ఆరోపించారు.

# దసరా సెలవులకు ఊరెళ్తున్నారా జాగ్రత్త..!

- బంగారు, వెండి, నగదును లాకర్లలో భద్రపరుచుకోవాలి
- కర్నూలు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**


సరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే ఆయా కాలనీ, అపార్టు మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ, లాకర్లు లేని వారు వాటిని తమ తెలిసిన వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ముందస్తుగా సమీప పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘా ఉంచుతారని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. దసరా సెలవులకు తమ స్వంత ఊర్లకు వెళ్లే వారు ఈ క్రింది సూచనలు, సలహాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే మంచిదన్నారు. ఇళ్ళల్లో నగదు, బంగారు, వెండి, ఇతర విలువైన ఆభరణాలు ఉంచుకోరాదు. కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు , ఇతర ఆభరణాలను ఉంచుకుని బస్సుల్లో ఇతర వాహనాలలో ప్రయాణం చేసే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎలక్ట్రిషియన్లు, ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించ కూడదు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. లేదా డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయటంతో పాటు వీలైతే చక్రాలకు కూడా చైన్ లు కూడిన తాళం వేయటం మంచిది. సాధ్యమైనంతవరకు పట్టణ వాసులు తమ ఇండ్లకు సి.సి. కెమెరాలను అమర్చుకొంటే మంచిది. సీసీ కెమెరాలు అన్‌లో ఉండే విధంగా చూసుకోవాలి. సెలవుల్లో ఊర్ల కు వెళుతున్న వారు ఇంటి బయట, ఇంటిలో కనీసం 1,2 లైట్లు వేసి వుంటే మంచిది. ఇంటికి ఇరువైపులా నమ్మకమైన వారు ఉంటే మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లటం మంచిది. ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ఈ పండుగ సెలవులు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు అరికట్టవచ్చు. మీ ఆభరణాలను మెరుగు పెడతాం అని, తక్కువ రేటుకు బంగారం, వెండి/నగలను అమ్ముతాము అని ఇళ్ళ దగ్గరకు వచ్చే వారి పట్ల అప్రమత్తంగా వుండాలి. అపార్ట్మెంట్ కాంప్లెక్స్ వారు, మార్కెట్లు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణములలోనూ మరియు అన్ని వ్యాపార సముదాయాలలో 24/7 సెక్యూరిటీ గార్డ్/వాచ్‌మెన్‌లను విధిగా నియమించుకోవాలని, సిసి కెమెరాలను అమర్చుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ దొంగతనాలను అరికట్టడానికి జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ చేశారు. అత్యవసర సమయాలలో డయల్ 100 లేదా 112 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో గాజులదిన్నె ప్రాజెక్ట్ నీటిని తాగునీటి అవసరాలకు సంరక్షించుకోవాలి



- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

**కర్నూలు, అక్టోబర్ 13(శ్రీచక్ర) :**



జిల్లాలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా గాజుల దిన్నె ప్రాజెక్ట్ నీటిని తాగునీటి అవసరాల కోసం ఏప్రిల్, మే నెలల వరకు సంరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఇరిగేషన్ శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం గోనెగండ్ల మండల కేంద్రం సమీపంలో ఉన్న గాజుల దిన్నె ప్రాజెక్ట్ ను జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్ట్ సామర్థ్యం పెంపుకు సంబంధించి భూసేకరణపై ఇరిగేషన్ శాఖ అధికారులను ఆరా తీశారు. 400 ఎకరాలను సేకరించేందుకు దేవనకొండ, గోనెగండ్ల మండలాలలో సర్వే జరుగుతోందని ఇరిగేషన్ శాఖ ఎస్ ఈ రెడ్డి శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కి వివరించారు. భూసేకరణకు సంబంధించిన వివరాలతో ల్యాండ్ ప్లాన్ షెడ్యూల్స్ ను జాయింట్ కలెక్టర్‌కు ఇవ్వాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇరిగేషన్ ఎస్‌ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఈఈ శైలేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గుబ్బ చంద్రశేకర్, ద్వారాకణాత్‌లు సమాజంలో నకిలీ పెద్ద మనుషులు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు



**కర్నూలు, అక్టోబర్ 13(శ్రీచక్ర) :**

2019లో జరిగిన ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో వీరి ఉభయ కలయిక జరిగింది, ఆ ఎన్నికల్లో మేము నిలిపిన సుబ్బరాయుడుకు వచ్చిన ఓట్లలో సగం కూడా రాకుండా గోరాతి ఘోరంగా పరాజయం పొందారనీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కర్నూలు లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పెద్దమనిషి ఆర్యవైశ్య మహాసభకు 50 లక్షల రూపాయలు ఇస్తానని ప్రకటించి చేతులెత్తి, ఇటీవల మరో 50 లక్షలు ఇస్తామని అది కూడా ఇవ్వకుండా చేతులెత్తేసిన పెద్దమనిషి ఈయన. నెల్లూరులో అమ్మవారి శాలకు డబ్బు లేకుండా చేయడమే కాకుండా సిగ్గు లేకుండా అడ్డదారిన మహాసభ అధ్యక్షునిగా ప్రకటించుకున్న సిగ్గు లజ్జా లేని ఈ పెద్ద మనిషి. గత నాలుగు సంవత్సరాలుగా మహాసభ ఎన్నికల్లో గెలిచే శక్తి లేక అడ్డదారిన అధ్యక్షునిగా ప్రకటించుకున్న ఈ పెద్దమనిషి ...కరోనా సమయంతో పాటు కరోనా తదనంతర సమయంలో కూడా ఆర్యవైశ్యులకు ఒరగబెట్టింది ఏమీ లేదు.ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని పగల గొట్టడంతో పాటు అందులో మిగిలిన సామానులు అమ్ముకోవడం ,25 లక్షల రూపాయలు వాడుకోవడమే పెద్దమనిషి చరిత్ర. ఈ పెద్ద మనిషి గురించి చెప్పేది ఇంకా ఉంది సరైన సమయం వచ్చినప్పుడు అన్ని వివరిస్తాం. ఇక మరో పెద్ద మనిషి గుబ్బ చంద్రశేఖర్ చరిత్ర ఇది. ఆర్యవైశ్య మహాసభ 100 సంవత్సరాల పండుగ జరుగుతున్న సమయంలో 5000 మంది హాజరైన సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య గుబ్బ చంద్రశేఖర్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టడం జరిగింద శ్రీ కొణిజేటి రోశయ్య గారు ఇలాంటి తిట్లు తన సుదీర్ఘ జీవితంలో ఎవరిని తిట్టి ఉండరు. ఎంత చేయకూడని తప్పులు చేసి ఉంటే గుబ్బ చంద్రశేఖర్ శ్రీ రోశయ్య గారి చేతిలో ఇలాంటి తిట్లు తిని ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. ఆ సమావేశంలో పాల్గొన్న ఎవరిని అడిగినా ఈ విషయాన్ని చెబుతారు. గుబ్బ చంద్రశేఖర్‌ను శ్రీ కొణిజేటి రోశయ్య గారు పక్కన పెడితే అడ్డదారిలో అదే శ్రీ రోశయ్య పేరు చెప్పుకొని బ్రోకరిజం చేస్తున్న ఘనుడు ఈ పెద్ద మనిషి.. కాశీ అన్నపూర్ణ సత్రం కమిటీ సభ్యుడుగా ఉన్న సమయంలో సత్రాన్ని అడ్డం పెట్టుకొని సిగరెట్, సారాయి క్లబ్‌గా మార్చిన నీచమైన చరిత్ర ఇతనిది. రూములకు డబ్బులు ఇవ్వకుండా అడ్డగోలుగా వాటిని వాడుకున్న ఇలాంటి వారు కూడా ఆర్యవైశ్య మహాసభ ప్రతిష్టను పెంచే విధంగా కృషి చేసిన వారిపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఇలాంటి వారికి బ్రోకర్ పని చేయడం తప్ప జీవితంలో ఎప్పుడైనా వ్యాపారం చేసిన చరిత్ర ఉందా. ఒక కార్పొరేషన్‌కు చైర్మన్‌గా చెప్పుకుంటున్న ఈ పెద్ద మనిషి పదవీకాలం అయిపోయినప్పటికీ ఇంకా ఉన్నట్లు ప్రకటించుకొని తిరగడం తప్ప తన పదవీకాలంలో ఏం ఒరగ పెట్టాడు చెప్పే ధైర్యం ఉందా. ఈ సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు మహేష్, సుబ్బారావు, రాజగోపాల్, అనిత, జవహర్ బాబు, శేషగిరిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ బీమా పేదలకు వరం



**పెద్దకడబూరు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

వైఎస్సార్ భీమా పేదలకు వరం లాంటిదని గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామానికి చెందిన మాల శంకరమ్మ అకాల మరణం చెందారు. వైఎస్సార్ భీమా కింద తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు బాధితురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా గ్రామ సర్పంచ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఇలాంటి పథకాలు ఎన్నో ఉన్నా కూడా వైఎస్సార్ భీమా అనే పథకం మాత్రం పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**



జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు 9 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసీడీఎస్ సూపర్ వైజర్ వీరగోవిందమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ను సందర్శించి వివిధ రకాల వంటలను రుచి చూశారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వీరేంద్ర గౌడ్, సచివాలయాల మండల కన్వీనర్ రవిచంద్రారెడ్డి, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, నాయకులు మహాదేవ, గాదిరెడ్డి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని ఈ నెల 16న కలెక్టరేట్ ఎదురుగా జరిగే



ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దకడబూరులోని ఆదోని ప్రధాన రహదారిపై ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వర్షాలు సరిగా కురవకపోవడంతో వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక పోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం గానీ, ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోక నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడానికి అక్టోబర్ 16న మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజనేయులు, వీరేష్, నరసప్ప, జయరాజు, మూకన్న, ఆటో కుంటెన్న తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : టీజీ భరత్



**కర్నూలు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

డీపీ అధికారంలోకి వచ్చాక చేనేతల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని జొహరాపురంలోని నేషెగేరిలో గురువారం రాత్రి 10:30 గంటలకు టిడిపి, జనసేన నేతలు కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్దిలో ముందుకు వెళుతుందన్నారు. కర్నూల్లో తాను ఎమ్మెల్యే అయితే ఇక్కడికి పరిశ్రమలు తెచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. ఒక్క పరిశ్రమ వచ్చినా వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ప్రజల ఆదాయం కూడా పెరుగుతుందని వివరించారు. కర్నూలులో ఉన్న చేనేతల ఇబ్బందులు తీరుస్తానని చెప్పారు. ప్రజలందరూ ఓట్లు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలన్నారు. కేవలం ప్రజాసేవ కోసమే తాను రాజకీయాల్లో ఉన్నట్లు తెలిపారు. తన తండ్రి హయాంలో చెక్ డ్యాం నిర్మాణం కోసం తీసుకొచ్చి జీ.వోను నేటి పాలకులు పక్కన పెట్టేశారన్నారు. తాను గెలిచిన తర్వాత ప్రజలకు త్రాగునీటి కష్టాలు లేకుండా, రాకుండా అన్ని విధాలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మోహన్, తిమ్మోజీ శాంతమ్మ, వరలక్ష్మి, జనసేన నేతలు పవన్, చరణ్, అయ్యస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**పెద్దకడబూరు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ఎస్టీయు ఆధ్వర్యంలో పెద్దకడబూరులోని మండల రిసోర్స్ కేంద్రం నందు మండల విద్యాధికారిణి సువర్ణ సునియంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టీయు మండల కార్యదర్శి సాబీర్ మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయులకు నేటి వరకు జీతాలు రాలేదన్నారు. దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మునుముందు ప్రతి నెల 1వ తేదీన వచ్చేలా చూడాలని కోరారు. ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్లలో నమోదు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. మెడికల్ లీవులు, ప్రమోషన్ అరియర్స్ కు సంబంధించిన బిల్లులు వెంటనే మంజూరు చెయ్యాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాలతో కో ఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు తులసిరాం , జిల్లా కౌన్సిలర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిగ్రస్తులకు అదనపు పౌష్టికాహారం అందించిన దాతలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండే పోగు దిలీప్ కుమార్

**శ్రీచక్ర, ఉదయగిరి/వరికుంటపాడు :**



వరికుంటపాడు మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య మరియు జిల్లా క్షయ నివారణధికారి అయినటువంటి డాక్టర్. కేదారేశ్వరి అదేశాల మేరకు క్షయ వ్యాధి గ్రస్థులకు శుక్రవారం నాడు మండల వైద్యాధికారి కరిష్మా ఆధ్వర్యంలో అదనపు పోషకాహారం క్రింద నిత్యావసర వస్తువులను బాధితులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక పంచాయతీ సర్పంచ్ కొండే పోగు దిలీప్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా మన మండల పరిధిలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తులందిరికి ప్రతి నెల అదనపు పోషకాహారం సహాయం చేయాలని తద్వారా వ్యాధి నివారణకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఆఫీస్ వారు ఇచ్చిన %ఖీశీసీ దీశీంఎవ్% లను %ఐదీ% సూపెర్వైజర్ లు అయినటువంటి వెంకటేశ్వర్లు,. మురళి సేకరించిన పౌష్టికాహారం సరుకులను గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ మెడికల్ ఆఫీసర్ కరిష్మా చేతులు మీదుగా పంపిణీ చేశారు.ప్రస్తుతం మన %ూఎజ% పరిధిలో 11 మంది క్షయ వ్యాధి ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు అవసరమైయే మందులు 500 రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అయితే ఈ నెల దాతలు 11 మంది లో 6 మందికి మాత్రమే ఇవ్వడం జరిగిందని అన్నారు. నెల మొత్తం పోషకాలు ఉండే పౌష్టికాహారం కొరత ఉన్నది కాబట్టి దాతలు ముందుకు వచ్చి ఒక నెల మొత్తనికి అవసరమైన 1)బెల్లం 1/2 కేజీ ,2) గోధుమ పిండి 1కేజీ, 3)రాగి పిండి 1 కేజీ, 4)వేరుశనగలు 1కేజీ,5)పెసర పప్పు 1 కేజీ,6)బాదం పప్పు 50 గ్రాములు,7)ఖర్జురం 1/2కేజీ, 8)ఉప్పు 1 కేజీ,9)నూనె 1/2 కేజీ,10)తెల్ల బద్ద శేనగలు, 11)కంది పప్పు 1 కేజీ.(మొత్తం ఖర్చు 450 మాత్రంమే ) సుమారుగా 6నెలలు మంచి ఆహారం ఇచ్చినప్పుడు వ్యాధి నివారణ సులభం అవుతుందని టీబీ సూపెర్వైజర్ లు వెంకటేశ్వర్లు మరియు మురళి తెలియజేశారు. ప్రతి ఒక్కరు మానవత్వం తో మీరే స్వయంగా కొనుగోలు చేసి నవంబర్ నెలలో పీహెచ్ సిలో మీ చేతులు ద్వారా ఇవ్వాలని సర్పంచ్ కోరారు. ముఖ్యం గా ఈ మంచి కార్యక్రమం అమలు చేస్తున్నా వెంకటేశ్వర్లు, మురళి సర్పంచ్ మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం టీబీ కంట్రోల్ అధికారులు వెంకటేశ్వర్లు, మురళి, సిబ్బంది పాల్గొన్నారు.

## షిర్డీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ శ్రేణులు



**శ్రీచక్ర, ఉదయగిరి/కలిగిరి :**

కలిగిరి మండలం రావులకొల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ వెంగప్ప నాయుడు మరియు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తో కలిసి షిరిడీలోని సాయినాథుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో విడుదల కావాలని కోరుకుంటూ ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు మహారాష్ట్రలోని ప్రసిద్దిగాంచిన పుణ్యక్షేత్రమైన షిర్డీలో సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు చేపట్టామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ,నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి షిర్డీ సాయిబాబాను దర్శించుకొని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ త్వరగా ఆయురారోగ్యాలతో విడుదల కావాలని తిరిగి ముఖ్యమంత్రి కావాలని అలాగే బొల్లినేని వెంకట రామారావు ఎమ్మెల్యే కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం మహిళ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధనలక్ష్మినగర్ ఏటీఎం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**తిరుపతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

నగరంలోని ధనలక్ష్మినగర్ ఏటీఎం చోరీ కేసును రూరల్ పోలీసులు చేధించారు. రెండు లారీలు, మారుతీ ఎకో కారు, రెండు తుపాకులు, 21 కేజీ గంజాయి, రెండు లక్షల నగదును స్వాధీనం చేశారు. ఈ చోరీపై ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ దక్షిణాన ఏటీఎం చోరీలకు పాల్పడుతున్న హర్యానా గ్యాంగ్‌ను తొలిసారిగా అరెస్టు చేసినట్లు తెలిపారు. 8 మంది గ్యాంగ్‌లో 6 మందిని అరెస్ట్ చేశామని..మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. కేవలం 15 నిమిషాల్లో ఈ ముఠా ఏటీఎంను కొల్లగొడుతోందన్నారు. ఏటీఎం మిషన్ కటింగ్‌కు గ్యాస్‌తో పాటు ఆక్సిజన్ కలిపి మండించడంలో ముఠా ఆరితేరిందన్నారు. 13 కేసులలో ఈ ముఠా తప్పించుకొని తిరుగుతోందని..ముఠా సభ్యులు ఎవ్వరూ మొబైల్ ఉపయోగించరని చెప్పారు. ఇన్ఫార్మర్ల సహాయంతో నిందితుల సోషల్ మీడియా అకౌంట్లపై నిఘా ఉంచి అరెస్టు చేశామన్నారు. నిందితుల విచారణలో విజయనగరం, చింతామణి, చిక్కమంగళూరు, తుమకూరు ఏటీఎం దొంగతనాలకు పాల్పడినట్లు తేలిందన్నారు.

# అమరణ నిరాహార దీక్ష చేస్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు





**శ్రీచక్ర, ఉదయగిరి/కొండాపురం :**

కొండాపురం మండలంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మావిళ్ళపల్లి ఓంకారం ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అమరణ నిరాహార దీక్ష నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకట రామారావు సూచనల మేరకు స్థానిక మండల కన్వీనర్ ఓంకారం ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు చెరుకూరి నవీన్, మణికుమార్, చాగంటి కృష్ణ తదితరులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నేబోయిన చెంచాల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచాల బాబు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరాహార దీక్షకు కూర్చోవడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి రాష్ట్రంలో అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం రాజకీయకాక్ష సాధింపులు అక్రమ కేసులో దౌర్జన్యాలు అరాచకాలతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు బటన్ నొక్కి డబ్బులు ఇస్తున్నానని చెబుతూ ఇచ్చేది పది రూపాయలు అయితే తిరిగి ప్రజల నుంచి వంద రూపాయలుగా వసూలు చేస్తున్నారని అది రాష్ట్ర ప్రజలు గమనించాలని కోరారు. నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటడం, పెట్రోల్ చార్జీలు, డీజిల్ చార్జీలు, గ్యాస్ చార్జీలు, ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంటు చార్జీలు, అదనపు ట్రూ అప్ కరెంటు చార్జీలు, వేయటం బస్సు చార్జీలు, మద్యం రేట్లు పెంచడం ఇలా అనేక రకాలుగా రాష్ట్ర ప్రజలపై భారం మోపుతూ ఏడాదిలో అంతకు పదిరెట్లు వసూలు చేస్తున్నారని గుర్తు చేశారు. అంతేకాకుండా వైసీపీ నాయకులు కనుసనల్లో ఇసుక మాఫియా గ్రావెల్ మాఫియా తెల్లరాయి మాఫియా,భూ కబ్జాలు పాల్పడుతూ రాష్ట్ర సంపాదన దోచుకు తింటున్నారని మండిపడ్డారు. వీటన్నిటిని ఎత్తి చూపించినటువంటి ప్రతిపక్ష తెలుగుదేశం నాయకులు పై దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సైకో జగన్ రెడ్డి ఎన్ని కుట్రలో కుతంత్రాలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎవరో భయపడరని అంతకు రెండేంతలుగా ఉత్సాహంతో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు సైకో జగన్ రెడ్డిని తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.40 ఏళ్ల రాజకీయ చరిత్రలో మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఆహరణలు రాష్ట్రం కోసం కృషి చేసిన ఏకైక నాయకుడు ఆయన అని కొనియాడారు. దేశంలోనే ఒక విజనరీ కలిగిన నాయకుడు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి పదవి కూడా తునోప్రాయంగా వదులుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేసి హైదరాబాదును ప్రపంచ పటంలో ఒకటిగా గుర్తించే విధంగా తీర్చిదిద్దన మహానాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.వినాశకాలే విపరీత బుద్ధి అన్న చందాగా వైసీపీ ప్రభుత్వం అరాచక పాలన పరాకాష్టకు చేరిందని అందుకే ఇటువంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతూ ఎటువంటి అవినీతికి పాల్పడకపోయినా సిఐడి అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలో కూతంత్రాలు చేసిన మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని అన్నారు. భవిష్యత్తులో ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీనీ రాష్ట్ర ప్రజలు గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైసీపీ నాయకులు చేస్తున్న అరాచకాలకు భవిష్యత్తులో తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత తగిన మూల్యం చెల్లించడం ఖాయమని తెలిపారు. అనంతరం మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకారం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరాచకాలు పరాకాష్టకు చేరాయని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత నాలుగేళ్లుగా ప్రతిపక్ష నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులు బనాయిస్తూ పలువురిని జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు .అలాగే స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో ఎటువంటి అవినీతికి పాల్పడక పోయినా కేవలం రాజకీయ కక్షలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలో కూతంత్రాలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెండేంతలు ఉత్సాహంతో కష్టపడి పనిచేసి భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకుల అరాచకాలకు తగిన మూల్యం చెల్లించడం ఖాయమని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కొండాపురం మండల తెలుగుదేశం శ్రేణులు పలువురు ఆయన విడుదల అయ్యేంతవరకు అమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వైసిపి నాయకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం వలే తిరిగి వస్తారని తెలిపారు. కొండాపురం మండలంలో చేపడుతున్న అమరణ నిరాహార దీక్షకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి యారం కృష్ణయ్య, వేంకటాద్రి, దుత్తలూరు మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, సర్పంచ్ మాచర్ల, గద్దె రాఘయ్య రమేష్, మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రం నుంచి బాబును దూరం చేసేందుకు జగన్‌రెడ్డి కుట్ర

- తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలి
- చంద్రబాబు హెల్త్‌పై తప్పుడు నివేదికల మర్మం ఏంటి?
- మండిపడుతున్న బొల్లినేని

**శ్రీచక్ర, ఉదయగిరి/కలిగిరి**



ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఓ ప్రకటన విడుదల చేస్తూ ప్రజాక్షేత్రం నుంచి చంద్రబాబు ను దూరం చేసేందుకు జగన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలని అన్నారు. ప్రజా నాయకుడు చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్ రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులు పాలు చేయడం తగదు అని మండిపడ్డారు. క్రమశిక్షణతో ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబుని ఆరోగ్యపరంగా దెబ్బకొట్టి ప్రజా క్షేత్రంలో రానివ్వకుండా ఉండేందుకు జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని తెలిపారు. చంద్రబాబు గొంతెమ్మ కోర్కెలు ఏమీ కోరడం లేదు. దీర్ఘకాలంగా ఆయనకున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరారు. కానీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకుందా? పై పెచ్చు జైలులో విలసాలు కావాలా అంటూ చంద్రబాబు పై వైసీపీ నేతలు అవాకులు, చెవాకులు పేలారు. సోషల్ మీడియాలో అవహేళనగా పోస్టులు పెట్టారు. 40 ఏళ్లకు పైగా రాజకీయ జీవితం, 14 ఏళ్లు సీఎంగా పని చేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాకుండా సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడతారా? స్కిన్ అలర్జీ కారణంగా చంద్రబాబు ఎక్కువ సేపు వేడి వాతావరణాన్ని తట్టుకోలేరు అని అన్నారు. ఈ విషయాన్ని జైలు అధికారుల దృష్టికి మొదట్లోనే తీసుకెళ్లినా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు.డీ హైడ్రేషన్ వల్ల అస్వస్థతకు గురయ్యే వరకూ ఏం చేస్తున్నారు. చంద్రబాబు నెల రోజుల్లో 5 కేజీల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. ఆయన ఆరోగ్యం క్షీణిస్తే ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇదంతా కావాలనే చేస్తున్నారని జరుగుతున్న పరిణామాలను బట్టి స్పష్టంగా తెలుస్తోందన్నారు.

**చంద్రబాబు హెల్త్‌పై తప్పుడు నివేదికల మర్మం ఏంటి?**

నిన్న చంద్రబాబుకు టెస్టులు చేసిన డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్టు ఇవ్వడం దేనికి సంకేతం అన్నారు. అసలు నివేదిక ఇవ్వడానికి సూపరింటెండెంట్ ఎవరు? సంతకం పెట్టడానికి అతనికి ఎవరిచ్చారు అథారిటీ ? టెస్టులు చేశామంటున్నారు... బ్లడ్, షుగర్ టెస్టులు ఎందుకు చేయలేదు? సాధారణ జ్వరం వస్తేనే పది రకాల టెస్టులు చేస్తారు. మరి 73 ఏళ్ల వయసున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కు వైద్య పరీక్షలు చేసే అంశంలో ఇంకెంత జాగ్రత్తగా ఉండాలి? పైగా చంద్రబాబు కు ఇచ్చిన మందులను ఆయన పర్సనల్ డాక్టర్లకు ఎందుకు చూపించలేదన్నారు. అవి రియాక్షన్ చూపితే ఏంటి పరిస్థితి అలాగే చంద్రబాబు ఆరోగ్యం పై పబ్లిక్ లో ఎమోషన్స్ రాకుండా జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారు.

**తప్పుడు నివేదికలతో మాయ చేస్తున్నాడు..**

చంద్రబాబును తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించాలి. ఆయన కోలుకునే వరకూ ఆస్పత్రిలో ఉంచాలని నిపుణుల బృందంతో నిత్యం పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు.

# భద్రకాళి అమ్మవారి దసరా మహోత్సవాలు

**శ్రీచక్ర, ఉదయగిరి/కలిగిరి**

కలిగిరి మండలం లోని తెల్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భద్రకాళి అమ్మవారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ ధర్మకర్త జూపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. 15వ తేదీ ఆదివారం అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవిగా, 16వ తేదీ సోమవారం గాయత్రీ దేవిగా , 17వ తేదీ మంగళవారం లలిత త్రిపుర సుందరీ దేవిగా, 18వ తేదీ బుధవారం సరస్వతీ దేవిగా, 19వ తేదీ గురువారం అన్నపూర్ణాదేవిగా , 20వ తేదీ శుక్రవారం మహాలక్ష్మీ దేవిగా, 21వ తేదీ శనివారం రాజరాజేశ్వరి దేవిగా, 22వ తేదీ ఆదివారం దుర్గాష్టమి నాడు దుర్గా దేవిగా, 23వ తేదీ సోమవారం ఉదయం మహర్నవమి సందర్భంగా మహిషాసుర మర్దిని అలంకారము, అదే రోజు సాయంత్రం అమ్మవారిని భద్రకాళీ దేవిగా అలంకరించి సింహ వాహనం మీద గ్రామోత్సవం నిర్వహించబడును .ప్రతిరోజు ఉదయం అమ్మవారికి పంచామృత స్థాపన అభిషేకాలు, సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక కుంకు మార్చనలు నిర్వహించబడును. ఈ దసరా నవరాత్రి ఉత్సవాలలో శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నటువంటి భక్తుల మనో భీష్టాలు నెరవేరుతాయి అని దేవస్థానం ప్రధాన అర్చకులు నారాయణ ,రమణ దీక్షితులు తెలిపారు.



# లెవెల్ క్రాసింగ్‌లను ఆర్వోబీలుగా మార్చేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

● జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**భీమవరం, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**



గతిశక్తి కార్యక్రమం కింద జిల్లాలో ఎంపిక చేసిన లెవెల్ క్రాసింగ్‌లను ఆర్వోబీలుగా మార్పు చేయుటకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రతిపాదిత ఆర్వోబిలు అంచనా నివేదికలపై సంబంధిత శాఖలతో సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రైల్వే శాఖ గతిశక్తి కార్యక్రమం కింద రాష్ట్రంలో 49 రైల్వే క్రాసింగ్ లను ఆర్ఓబిల నిర్మాణాలకు ప్రతిపాదించగా, మన జిల్లాలో ఎల్ సి నెంబర్-376 పెంటపాడు, ఎల్‌సి నెంబర్-378 తాడేపల్లిగూడెం నవాబు పాలెం వద్ద ఆర్వోబిల నిర్మాణాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. తాడేపల్లిగూడెం నవాబుపాలెం వద్ద రైల్వే క్రాసింగ్ ను ఆర్వోబిగా మార్పు చేయుటకు స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆర్ఓబీల నిర్మాణాన వ్యయం, భూ సేకరణ, విద్యుత్ లైన్లు షిఫ్టింగ్, రహదారి నిర్మాణం తదితర ఖర్చులకు సంబంధించి నూరు శాతం నిధులను కేంద్ర రైల్వే శాఖ సమకూరుస్తుందని తెలిపారు. ఆయా పనులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు అంచనాల ను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ కె.చెన్నయ్య, జిల్లా ఆర్ అండ్ బి అధికారి ఎస్.లోకేశ్వర రావు, జిల్లా ఆర్డబ్ల్యూస్ అధికారి ఏ ఎస్ ఏ రామస్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారి కే ఎస్ ఎస్ శ్రీనివాస రావు, ఏపీ డీసీఎల్ ఈ ఈ, రైల్వే శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనలో వెనుక బడిన మండలాలు అధికారులపై జేసీ అసహనం

**భీమవరం, అక్టోబర్ 13 (శ్రీ చక్ర) :**




ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సమిత్వ, రీ సర్వే అంశాలపై జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాలలో దశలవారీగా రీ సర్వే ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమ పద్ధతిలో పనులు నిర్వహించినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలమన్నారు.అధికారులు అందుబాటులో ఉన్న యంత్రాంగాన్ని సమర్ధవంతంగా వినియోగించుకోవాలన్నారు. లక్ష్యసాధనలో వెనుక బడిన మండలాలు అధికారులపై జిల్లా జాయింటు కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. మూడవ దశలో 20 మండలాలలో 104 గ్రామాలు సర్వే జరుగుతుందని, వాటిలో సుమారు 21 గ్రామాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని జిల్లా సర్వే అధికారి జిల్లా జాయింటు కలెక్టరుకు వివరించారు.

జిల్లా జాయింటు కలెక్టరు స్పందిస్తూ అదే స్ఫూర్తితో మిగిలిన మండలాలు కూడా రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. సమి త్వకు సంబంధించి లక్ష్యాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని డిపివో ను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె కృష్ణవేణి, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీ త్ మాధుర్, ఆర్డీవోలు దాసి రాజు, కె చెన్నయ్య, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జునరావు, డియస్ వో యన్. సరోజ, జిల్లా సర్వే అధికారి కె జాషువా, మం డల తహశీల్దార్లు, సర్వే డిప్యూటీ తహసిల్దార్లు, ఇఓపిఆర్డీలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్య సేకరణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్

● జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశం

**ఏలూరు, అక్టోబర్, 13 (శ్రీచక్ర) :**



ప్రస్తుత ఖరీఫ్‌లో ధాన్యం సేకరణలో ఎటువంటి సమస్యలు లేకుండా ఉండేందుకు జిల్లాలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశపు హాలులో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై జరిగిన సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్‌లో 5. 77 లక్షల మెట్రిక్ ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నామన్నారు. అందుకు తగిన విధంగా ఎటు వంటి సమస్యలు లేకుండా ధాన్యం సేకరణకు అధికారుల ందరూ పూర్తి సన్నద్ధతతో ఉండాలన్నారు. ధాన్యం పండించిన రైతుకు ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు ఎటు వంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరణ చేయాలన్నారు. జిల్లాలో గత మూడు వ్యవసాయ సీజన్ల నుండి ఆన్లైన్ విధానం ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. గతంలో ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కాకుండా ధాన్యం సేకరణలో ప్రధాన సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణలో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. కంట్రోల్ రూమ్ కు వచ్చే ప్రతీ సమస్యకు వెంటనే పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ నెంబర్ ను జిల్లాలోని ప్రతీ రైతు భరోసా కేంద్రంలోనూ ప్రదర్శించాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియ, తేమశాతం, నూకల శాతం కొలతల విధానాన్ని రైతు భరోసా కేంద్ర పరిధిలోని ప్రతీ రైతుకు తెలిసే విధంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నుండి ధాన్యం సేకరించిన తరువాత ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతుల రైస్ మిల్లర్ల నుండి రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా కస్టోడియన్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గోనెసంచుల కొరత రాకుండా, ధాన్యం రవాణాకు వాహనాలు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ధాన్యం రవాణాకు 3 వేల వాహనాల వరకు అవసరం అవుతాయని అంచనా వేశామని, అందుకు తగిన విధంగా జి.పీ.ఎస్. ట్రాకింగ్ విధానం కలిగిన వాహనాలు సిద్ధం చేసేలా జిల్లాలోని లారీ ఓనర్స్ అసోసియేషన్స్ వారితో సమన్వయము చేసుకోవాలని ఉప రవాణా కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం ధాన్యం సేకరణకు 50 లక్షల గొనె సంచులు అందుబాటులో ఉన్నాయని, వాటిని రొటేషన్ విధానంలో వినియోగించాలన్నారు. ధాన్యం సేకరణ ప్రారంభించిన మొదటి నెల నుండి 45 రోజుల వరకు సేకరణ వేగంగా ఉంటుందని, అటువంటి సమయంలో ధాన్యమును రైస్ మిల్లుల వద్ద వేగవంతంగా దిగుమతి ప్రక్రియ చేపట్టాలన్నారు. జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం సేకరించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యం రవాణాకు లారీలతో పాటు, ఇరుకు రోడ్లు ఉన్న గ్రామాలలో వినియోగించేందుకుగాను ట్రాక్టర్ లను కూడా సిద్ధం చేస్తున్నామన్నారు. ధాన్యంలో తేమశాతం,నూకల శాతం కొలిచేందుకు సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. ధాన్యం సేకరణలో కస్టోడియన్ అధికారులు పాత్ర ప్రముఖమైనదని, వారి సేవలు సక్రమంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ధాన్యం సేకరణకు వినియోగించే రవాణా వాహనాలకు తప్పనిసరిగా జి,పీ. ఎస్. ట్రాకింగ్ విధానం కలిగిన వాహనాలను వినియోగిస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్ష్ రాజేంద్రన్, జిల్లా పరిషత్ సీఈఓ కె. రవికుమార్, డి.ఆర్.డి.ఏ పీడీ కె. విజయరాజు, ఉప రవాణా కమీషనర్ ఎస్. శాంతకుమారి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి వై. రామకృష్ణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజూ భార్గవి , డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్.ఎస్. రాజు, సహకార శాఖ అధికారులు,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ చౌదరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంస్కార్ ఫౌండేషన్ యునైటెడ్ కాపువనిత క్లబ్, సంస్కార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

# పుస్తకాల పంపిణీ

● అధ్యక్షులు మిర్తిపాటి గున్నేశ్వర రావు



**భీమవరం, అక్టోబర్ 13 (శ్రీ చక్ర) :**

సంస్కార్ ఫౌండేషన్ భీమవరం శాఖ మరియు యునైటెడ్ కాపువనిత క్లబ్ భీమవరం మరియు సంస్కార్ ఫౌండేషన్ అధ్యక్షులు మిర్తిపాటి గున్నేశ్వర రావు సౌజన్యంతో స్థానిక సిడ్నీ ఇంగ్లీష్ మీడియం యూ పి స్కూల్ 3,4 తరగతి 100 మంది విద్యార్థులకు శుక్రవారం పర్యావరణ కాలుష్యంపై విద్యార్థులకు పుస్తకాలు, కలర్ పెన్సిల్స్ పంపిణీ చేసి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ ప్రెసిడెంట్ రూప వాణి మాట్లాడుతూ సమాజ హితం కోసం ఇటువంటి ప్రయత్నం చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఈ పర్యావరణ సమస్య పై దసరా నవరాత్రులు అనంతరం పోటీ నిర్వహించి, బహుమతులు అందజేస్తాము అని అన్నారు. ఈ సంధర్భంగా సంస్కార్ ఫౌండేషన్ గున్నేస్వర్ రావు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యము, దాని వల్ల కలిగే అనర్థాలు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ రూప వాణి, సభ్యులు ఝాన్సీ, రజని, సంస్కార్ ఫౌండేషన్ గున్నేశ్వర రావు, సిడ్నీ స్కూల్ అధినేత హరిసింఘ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ సెల్



**ఏలూరు, అక్టోబరు, 13 (శ్రీచక్ర) :**

విభిన్న ప్రతిభావంతుల ఆత్మస్థైర్యంతో జీవించేలాగా, సామాజిక న్యాయం సాధికారత సూత్రాల ఆధారంగా సమన్వయ కమిటీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ రెండో సమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాలన్నీ వారికి చేరేలాగా అధికారులు, సమన్వయకమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు.గత ఏప్రిల్ 24న విభిన్న ప్రతిభావంతుల సమన్వయకమిటీ తొలి సమావేశంలో కమిటీ సభ్యులు సూచించిన ప్రగతి అంశాలపై తీసుకున్న చర్యలపై ఈ సమావేశంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.సిహెచ్ ప్రభాకర్ వివరించారు. వీటిలో ముఖ్య సమస్య సదరం ధృవపత్రంలో తప్పులు, సవరణ మిగిలిన సమాచారం మార్పు చేసుకొనుటకు ప్రత్యేక ఆప్షన్ ప్రవేశ పెట్టాలని కోరారు. ఈ విషయంపై జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. ఆర్. విజయరాజు వివరణ ఇస్తూ సదరం ధృవపత్రం లో తప్పుల సవరణల నిమిత్తం విభిన్న ప్రతిభావంతుల ధరఖాస్తు చేసుకుంటే పెన్షన్ తొలస్తారనే అపోహ ఉందన్నారు. అయితే ఆ అపోహ నిజం కాదని స్పష్టం చేశారు. విభిన్న ప్రతిభావంతులు నిరభ్యంతరంగా సదరం ధృవపత్రంలో మార్పులు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలలోను విభిన్న ప్రతిభావంతల ప్రమోషన్లు రోస్టర్ ప్రకారంగా ఇచ్చేలాగా చూడాలని, ఆర్పిడి యాక్ట్ పై అవగాహన కల్పించాలని ఆర్పిడి రూల్స్ బ్యానర్స్, పుస్తకాలు ద్వారా అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవాలని, కలెక్టరేట్ లో విభిన్న ప్రతిభావంతులకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆ గ్రీవెన్స్ సెల్ లో విభిన్న ప్రతిభావంతులను నియమించాలని సమావేశం నిర్ణయించింది. అలాగే వారికి సింగిల్ రేషన్ కార్డు అందించడంతోపాటు , వివిధ వ్యాపారాలకు బ్యాంకు రుణాలు ఇప్పించాలనే అంశంపై చర్చించారు. సమావేశంలో జెడ్పి సిఇఓ కె. రవికుమార్, జిల్లా ఆసుపత్రి సమన్వయ అధికారులు డా. కె. పాల్ సతీష్ కుమార్, డా. నాగేశ్వరరావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజరు నీలాధ్రి, దివ్యాంగుల ప్రతినిధులు జిడివిఎస్ వీరభద్రరావు, జి. రాధారాణి, శ్రీమధన్, బి. గిడిఎన్, విడుదల యుగంధర్, సిహెచ్ జాకబ్, ప్రవీణ్ వర్మ, వి. నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ

● ఐసిడిఎస్ పిడి సుజాత రాణి

**వీరవాసరం, అక్టోబర్ 12 (శ్రీచక్ర) :**



అంగన్‌వాడీ సెంటర్ ద్వారా రాష్ట్రంలో గర్భిణీలకు బాలింతలకు, చంటి పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడమే ధ్యేయంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం అండలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఏర్పాటుచేసిన పౌష్టికాహారయాలను అక్కడ వచ్చిన అధికారులు రాజకీయ నాయకులు తినుబండారాలను రుచి చూసి తయారుచేసిన వారిని అభినందించారు. మంచి క్వాలిటీ రుచికరంగా, గర్భిణీ స్త్రీలకు చంటి పిల్లలకు, బాలింతలకు అందించడం అభినందనీయం అన్నారు... మండలంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు బాగా పనిచేస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి డీ సుజాత రాణి, సూపర్వైజర్ గీత,టీచర్లు జేఎల్ అన్నపూర్ణ,కే సూర్యవతి,ఏ లక్ష్మి, పి రామలక్ష్మి, కె రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## ది స్కూల్లో విజయదశమి సంబరాలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 (శ్రీచక్ర):**

శ్రీకాళహస్తి లో వుందు ది స్కూల్ విజయదశమి సంబరాలు. చెడుపై మంచి విజయం సాధించిన రోజుగా మనము విజయదశమి సంబరాలు జరుపుకుంటాము అని ది స్కూల్ కరస్పాండెంట్ జనార్దన్ రావు జె పవార్ అన్నారు. శుక్రవారం ది స్కూల్లో విజయదశమి ముందస్తు సంబరాలు, బొమ్మల కొలువు ఘనంగా నిర్వహించారు. దుర్గాష్టమి, విజయదశమి పండుగల గురించి విద్యార్ధులకు ఆయన వివరించారు. కిండర్ గార్టెన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పూజా కార్యక్రమం ఎంతగానో ఆకట్టకుంటున్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు

## డ్రగ్ అబ్యూస్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్ మరియు దిశా ఆప్‌లపై అవగాహన




**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల శ్రీకాళహస్తి నందు డ్రగ్ అబ్యూస్ , సైబర్ క్రైమ్ ,ఈవ్ టీజింగ్ మరియు దిశా ఆప్ అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ తిరుపతి మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, జాతీయ సేవా పథకము మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రాజశేఖర్ మాట్లాడుతూ జీవితంలో యవ్వన దశ అన్నది కీలకమైన పాత్ర పోషిస్తుందని దానిని చెడు అలవాట్లతో లేదా సైబర్ క్రైమ్ వంటి ఉచ్చులతో నాశనం చేసుకోకూడదు అని విద్యార్థులకు సూచించడం జరిగింది. యూత్ సర్వీసెస్ మేనేజర్ గారైన కె.మోహన్ కుమార్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తగు జాగ్రత్తలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్, (స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో) గారైన మోహనకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కౌమారదశలో మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో విద్యార్థులకు చక్కగా వర్ణించి ఈ దశలో ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలో సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శారద హెడ్ కానిస్టేబుల్ శ్రీకాళహస్తి మాట్లాడుతూ ఈవ్ టీజింగ్ మరియు దిశ యాప్ ల పై అవగాహన కల్పించి విద్యార్థుల చేత దిశా యాప్ ను డౌన్లోడ్ చేయించి దానిని ఏ విధంగా ఎటువంటి సమయాలలో ఉపయోగించవలెనో చక్కగా వివరించి ప్రమాదాల నుంచి వారి జీవితాలని కాపాడుకోవాల్సినదిగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అయినా దివ్య గారు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావు , కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు శ్రీమతి సుమతి, కంప్యూటర్ అప్లికేషన్స్ అధ్యాపకురాలు శ్రీమతి అనూజ, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతులు తదితరులు మరియు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు..

## కలవగుంట భరత్ రెడ్డిచే యువతకు క్రికెట్ కిట్లు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు యువతకు క్రికెట్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఆశయంతో క్రీడా సామాగ్రి ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. తాను ఇప్పటికే తొట్టంబేడు మండల పరిధిలో యువతకు క్రికెట్, వాలీబాల్ తో వివిధ రకాల క్రీడా సామాగ్రి అందించినట్లు ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి గుర్తు చేశారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భరత్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# ఇన్సూరెన్సీ కంపెనీ అధికారులు, న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీతో సమావేశం ఏర్పాటు చేసిన న్యాయమూర్తులు





**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కోర్టు సముదాయంలో ఇన్సూరెన్సీ కంపెనీ అధికారులు, న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీతో సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 12వ అదనపు జిల్లా జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్, శ్రీకాళహస్తిసివిల్ జడ్జి బేబీ రాణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణప్రియ, వివిధ ఇన్సూరెన్సీ కంపెనీ అధికారులు, న్యాయవాదులు, పార లీగల్ వాలంటరీతో మొదలైన వాళ్ళు పాల్గొన్నారు. న్యాయ మూర్తులు మాట్లాడుతూ......రాబోవు అక్టోబర్ 21 వ తేదీన జరిగే ప్రతేక లోక్ అదాలత్ విజయవంతం చేయాలని అలాగే ఇన్సూరెన్స్ రికవరీ సమస్యలు, రెవిన్యూ కేసులు, ఎల్ఏటీపీ (భూమికబ్జా) కేసులు సంబంధించి మాత్రమే జరుగుతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసుల నుంచి ఉపశమనం పొందాలన్నా రు. ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు పరిష్కరించుకోవడానికి సహకరిస్తూ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేయాలని, "రాజీమార్గమే రాజ మార్గంగా" ఎన్నుకొని ఎక్కువ కేసులని పరిష్కరించడానికి దోహద పడాలని కోరారు. ఈ లోక్ అదాలత్ కి కోర్టులో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసుల్లో కక్షిదారులను ఒప్పించి అధిక సంఖ్యలో వాటిని రాజమార్గంలో పరిష్కరించడానికి సమిష్టి కృషి అవసరమని తెలిపారు.

## ఇందిరానగర్ పంచాయతీ వార్షిక లెక్కల అవకతవకలపై అందిన ఫిర్యాదు మేరకు విచారణ అధికారులు నియామకం



**వరదయ్యపాలెం, అక్టోబర్ 13(శ్రీ చక్ర) :**

వరదయ్యపాలెం మండలం ఇందిరానగర్ పంచాయతీలో 2016 నుండి జరిగిన వార్షిక లెక్కలకు సంబంధించి వివిధ లావాదేవీల పై సమాచార హక్కు చట్టం ద్వారా పొందిన సమాచారం మేరకు ఇందిరానగర్ పంచాయతీలో జరిగిన అవకతవకలపై ఆడిపూడి ఆశ ఒక వినతిపత్రం మరియు %జజ=% ఆధ్వర్యంలో గుత్తి త్యాగరాజు, అడ్వకెట్ దినేష్, మార్కండేయరెడ్డి, ఆషా సంయుక్తముగా మరొక వినతిపత్రం స్పందన లో తిరుపతి జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన సంబంధిత అధికారులు ఇందిరానగర్ పంచాయతీ వార్షిక లెక్కల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేయటానికి ప్రత్యేక అధికారిగా వెంకటరమణ గూడూరు డి ఎల్ పి ఓ ,నాయుడుపేట ఈ ఓ పి ఆర్ డి లను నియమించారు.

## రెండో రోజు కొనసాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

నేదురుమల్లి అడుగడుగున సన్మానం



**శ్రీచక్ర, వెంకటగిరి**

తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని బంగారు పేట 2 వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం రెండో వార్డులో శుక్రవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కమ్యూనిటీ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు ,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గడప గడప తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరిస్తూ ప్రజల వద్ద నుండి సమస్యలను అడిగి తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రెండో వార్డ్ లో రెండో రోజు కొనసాగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం తాగునీరు సైడ్ కాలువలు సిమెంట్ రోడ్లు సక్రమంగా లేవని మా సమస్యలను పట్టించుకొని వెంటనే పరిష్కరించాలని ఆ ప్రాంత మహిళలు కోరారు. అదేవిధంగా ఇంటి పన్ను డబల్ ఎంట్రీ అయిందని వెంటనే సమస్యని పరిష్కరించాలని రామ్ కుమార్ రెడ్డిని ఓ మహిళ కోరారు. అదేవిధంగా ఓ వృద్ధుడికి పింఛన్ రాకపోవడంతో ప్రభుత్వం గుర్తింపు పొందిన రేషన్ కార్డు కూడా నాకు లేదు అని తెలపగా వెంటనే వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అధికారులను పిలిచి వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు నేదురుమల్లి ఆదేశించారు. అదేవిధంగా వెంకటగిరి శ్రీశ్రీపోలేరమ్మ గత ఏడాది కంటే ఈ సంవత్సరం క్యూ లైన్లు చాలా బాగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా అమ్మవారి జాతర చాలా బాగా నిర్వహించారని ప్రజలు రాంకుమార్ రెడ్డికి చెప్పారు. మా వీధుల వాలంటరీ లేదని ప్రజలు కోరగా ఏర్పాటు ఇస్తామని నేదురుమల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాబుతో మేము అంటూ బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి ప్రచారం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ బొజ్జల రిషిత రెడ్డి శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణంలోని 2,3వార్డుల్లో బాబుతో మేము అంటూ ఇంటింటికి ప్రచారం చేస్తారు.

## జైల్లో చంద్రబాబు నాయుడుకి ఏదైనా జరిగితే రాష్ట్రలో నిరసనలు బందులు..?



చంద్రబాబు నాయుడు ఆరోగ్య సమాచారం విడుదల చేయాలి

**శ్రీచక్ర, వెంకటగిరి**

తిరుపతి జిల్లా వెంకటగిరి టిడిపి కార్యాలయంలో వెంకటగిరి నియోజవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పులికల్లు రాజేశ్వరరావు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి 34 రోజులు కావస్తుంది ఆయన ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులిటెన్ వదలాలని అదేవిధంగా డి హైడ్రేషన్తో తో బాధపడుతున్న చంద్రబాబు నాయుడుకు చర్మ వ్యాధి తో ఇబ్బందికి గురవుతున్నాడని అన్నారు.. అదేవిధంగా ఒక జాతీయ జాతీయస్థాయిలో నాయకులకు చంద్రబాబు నాయుడు దేశంలోనే ఐదు మందిలో ఒకరైన జెడ్ ప్లస్ కేటగిరి చెంది చంద్రబాబునాయుడు కి జైల్లో ఏసి కూడా లేకుండా ఇబ్బందులకి గురి చేస్తున్నారని ఆయనకు ఏదైనా ఇబ్బంది జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు అభిమానులు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తారు అని అన్నారు...రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె. వి. కె ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాలు పైబడిన పెద్దాయన ను జైల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఆరోగ్యరీత్యా ఏదైనా జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి శ్రేణులు రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా అల్ల కులాల చేస్తామని తెలిపారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఇబ్బందికి గురి చేయడం సరికాదని అన్నారు.. టిడిపి పట్టణం అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడుకి మద్దతు పలకాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. అదేవిధంగా ఏ తప్పు చేయకపోయినా 34 రోజుల నుండి రాజమండ్రి సెంట్రల్ జైల్లో అన్యాయంగా ఉంచాలన్నారు...43 వేల కోట్లు అక్రమంగా సంపాదించిన ఈ ముఖ్యమంత్రి బెయిల్ పై బయట ఉన్నాడని అన్నారు. బాబాయిని గొడ్డలిపోటుతో చంపిన ఒక ఎంపీ బయట తిరుగుతున్నాడు, అదేవిధంగా ఎమ్మెల్సీ తన డ్రైవర్ని చంపి అతని ఇంటికి డోర్ డెలివరీ ఇచ్చిన ఎమ్మెల్సీ బయట తిరుగుతున్నాడని అన్నారు. అదేవిధంగా ఏ తప్పు చేయని చంద్రబాబునాయుడు కి ఎందుకు బెయిల్ రావడంలేదని అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని దే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం





**శ్రీచక్రచ, మార్కాపురం**

మండలంలోని రాయవరం సచివాలయం 2 పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం.ముఖ్య ఉద్దేశం అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు కూడా ఉచితంగా ఇస్తారు. వారి యొక్క అనారోగ్య సమస్యల గురించి గురించి డాక్టర్ సలహా మేరకు వారి యొక్క ఆరోగ్య వివరా లు తెలుసుకోవాలని. దీర్ఘకాల వ్యాధు లు ఉన్న వారికి ఇష్టం వచ్చిన నెట్వర్క్ హాస్పటల్ కు వెళ్లేందుకు డాక్టర్ సలహాలు ఇస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేశవరపు భాగ్యమ్మ కోటయ్య ఉపసర్పంచ్ సానంగుల అనసూయమ్మ లక్ష్మయ్య వారి కుమారుడు వెంకటేశ్వర్లు గ్రామ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి. సచివాలయం 2 సెక్రెటరీ బత్తుల అమర్నాథరెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎంలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు సిడిఎస్ సూపర్వైజర్స్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ పి సుమిత, కిషోర్ కుమార్ రెడ్డి ఎస్ డేవిడ్ మరియు సచివాలయ సిబ్బంది వాలంటరీ పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు, మేలైన పౌష్టికాహారం పంపిణీ



- **ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాసరావు**

**వీరవాసరం, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

అంగన్వాడి సెంటర్ ద్వారా రాష్ట్రంలో గర్భిణీలకు బాలింతలకు, చంటి పిల్లలకు పౌష్టిక ఆహార%శీ% అందించడమే ధ్యేయంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు పనిచేస్తున్నారని ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం అండలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఏర్పాటుచేసిన పౌష్టికాహారయాలను అక్కడ వచ్చిన అధికారులు రాజకీయ నాయకులు తినుబండారాలను రుచి చూసి తయారుచేసిన వారిని అభినందించారు. మంచి క్వాలిటీ రుచికరంగా, గర్భిణీ స్త్రీలకు చంటి పిల్లలకు, బాలింతలకు అందించడం అభినందనీయం అన్నారు... మండలంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు బాగా పనిచేస్తున్నారని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొల్లిపల్లి శ్రీనివాస్ చౌదరి గ్రామ సర్పంచ్ పాత గొలుసు, భోగేశ్వరరావు ఏం సి చైర్మన్ కోటిపల్లి బాబు అండలూరు సొసైటీ చైర్ పర్సన్ మానుకొండ ప్రతి కుమార్, మాజీ జెడ్పిటిసి పోలిశెట్టి దాసు మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ, సర్పంచులు గూడూరు ఓంకారం వీరవల్లి శ్రీనివాసరావునాగరాజు శ్రీనివాసరాజు, జవాబుల సత్యనారాయణ నూకల కనకారావు,ఐసిడిఎస్ పి డీ సుజాత రాణి, సూపర్వైజర్ గీత,టీచర్లు జేఎల్ అన్నపూర్ణ,కే సూర్యవతి,ఏ లక్ష్మి, పి రామలక్ష్మి, కె రాజేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో హెూమాలు.

**భీమవరం, అక్టోబర్ 13 (శ్రీ చక్ర) :**



స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం. కాళ్ళకూరు. శుక్రవారం వేద మంత్రోచ్ఛారణలతో ఆలయ ప్రధాన అర్చకులు, శ్రీ సింహాద్రి అప్పలాచార్యులు మరియు నరసింహచార్యులు వేద పండితులు శ్రీ ఫణి కుమార్ శర్మ , వెంకటరమణ ఆచార్యత్వమున స్వామి వారికి దేవదాయ ధర్మాదాయ శాఖ ధర్మప్రచారం లో భాగంగా విశ్వశాంతికై లోక కళ్యాణార్థం ప్రజల యొక్క ఆరోగ్యాన్ని క్షేమాన్ని కోరుతూ ఉ.గం:09-00లకు చతుర్వేదస్వస్తి , విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, శ్రీ ధన్వంతరి హెూమం, నీరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ ఘనంగా జరిగినవి, ఈ కార్యక్రమానికి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ దండు. వెంకట కృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ మోకా. అరుణ్ కుమార్ మరియు సిబ్బంది తగిన ఏర్పాట్లను చేసినారు.

# రాజీవ్ పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు దసరా సంబరాలు




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

: స్థానిక మిట్టమడి వీధిలోని రాజీవ్ పబ్లిక్ స్కూల్ నందు నేటి నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో దసరా ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపాలనే ఉద్దేశ్యంతో కరస్పాండెంట్ ముక్కమల్ల సుధాకర్, ఛైర్మన్ అనుమల వెంకట రాజేష్, ప్రధానోపాధ్యాయురాలు థెస్సీల ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు దసరా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవ దుర్గాల వేషధారులైన చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూడో పోటీలలో ప్రతిభ చాటిన కల్లకుంట విద్యార్థి



**పెద్దకడబూరు, అక్టోబర్ 13 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న చిలకలడోణ డికేష్ అనే విద్యార్థి జిల్లాస్థాయి జూడో పోటీలలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు శుక్రవారం ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నందికొట్కూరులో జరిగిన అండర్ - 17 జూడో పోటీలలో ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి పోటీలలో డికేష్ ప్రథమ స్థానంలో నిలిచి అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరామ్, ఉపాధ్యాయులు, పీఈటీ దుబ్బన్న డికేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# 'మార్షల్ లా' రోజులు గుర్తుకొస్తున్నాయి

న్యూఢిల్లీ : న్యూస్‌క్లిక్ పోర్టల్ పైన, అందులో పనిచేస్తున్న, గతంలో పనిచేసిన సిబ్బంది, ఉద్యోగుల నివాసాల పైన జరిగిన దాడులు ప్రపంచాన్ని నివ్వెరపరిచాయి. దేశవ్యాప్తంగా యాభై మంది పాత్రికేయులు సహా సుమారు ఎనభై మంది వ్యక్తుల నివాసాలపై జరిగిన దాడులను బహుశా స్వతంత్ర భారతదేశంలో ఓ మీడియా సంస్థపై జరిగిన అతి పెద్ద దాడిగా చెప్పవచ్చు. పాత్రికేయులపై క్రూరమైన ఉపా చట్టం కింద కేసులు నమోదు చేయడమంటే స్వతంత్ర జర్నలిజాన్ని ఉగ్రవాదంతో ముడిపెట్టడమే అవుతుంది. రెండు రోజుల పాటు న్యూస్‌క్లిక్ పోర్టల్ కార్యాలయాన్ని మూసివేయడంతో దాని రోజువారీ కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి. ఈ వ్యవహారాన్ని చూస్తుంటే జలియన్ వాలాబాగ్ ఊచకోత తర్వాత పంజాబ్‌లో మార్షల్ లా విధించి అనేక వార్తా పత్రికల సంపాదకులను అరెస్ట్ చేసి విచారించిన ఉదంతం గుర్తుకు వస్తోంది. వాస్తవానికి 2021 నుండీ న్యూస్‌క్లిక్‌తో సంబంధమున్న అనేక మందిపై ఈడీ దాడులు చేస్తూనే ఉంది. పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ నివాసంపై కూడా వారం రోజులు దాడులు చేశారు. ఈ వ్యవహారంలో పోలీసులు ఇంకా ఛార్జిషీటు దాఖలు చేయలేదు. పుర్కాయస్థ, ఇతరులపై బలవంతపు చర్యలు తీసుకోకుండా ఢిల్లీ హైకోర్టు వారికి రక్షణ కల్పించడం ఊరట కలిగించే విషయం. 1919లో జలియన్ వాలాబాగ్‌లో జరిగిన ఊచకోత ఘటన తర్వాత పంజాబ్‌లో మార్షల్ లా (యుద్ధ చట్టం) విధించారు. అప్పుడు ట్రిబ్యూన్ పత్రిక ట్రస్టీగా వ్యవహరించిన ఓ న్యాయవాదిని వారంట్ లేకుండానే అరెస్ట్ చేశారు. ఏ ఆరోపణపై అరెస్టు చేస్తున్నదీ చెప్పలేదు. ఇప్పుడు పుర్కాయస్థ, అమిత్ చక్రవరిని కూడా వారంట్ చూపకుండానే అరెస్ట్ చేశారు. పోలీస్ కస్టడీకి (ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీ) ఎందుకు పంపింది కూడా తెలియజేయలేదు. కనీసం ఎఫ్ఐఆర్ కాపీ సైతం ఇవ్వలేదు. కోర్టును ఆశ్రయించిన తర్వాతే వారికి ఆ కాపీ అందింది.

# దివ్యాంగుల సంక్షేమానికి పెద్ద పీట వేయాలి అధ్యక్షుడు దొంతి రెడ్డి

**శ్రీచక్ర, మార్కపురం**



వైయస్ఆర్‌సిపి ప్రతినిధుల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి వై నీడ్స్ జగన్ అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని వైయస్ఆర్ సి పి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. తన 52 నెలల పరిపాలనపై ప్రజల అభిప్రాయం తీసుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన అప్పటి నుంచి ప్రజల్లో ఉంటూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో నెరవేర్చి ప్రజల మన్ననలను పొందిన డైనమిక్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి అని దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు . అదే విధంగా ఆరోగ్యం మరియు క్రీడలపై పెద్ద ఎత్తున కార్యక్రమాలు రూపకల్పన చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని గ్రామ స్థాయిలో మరుగున పడిన టాలెంట్ వెలికి తీస్తూ నిజమైన టాలెంట్ కి ఉన్నత స్థానం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్న జగన్ మోహన్ రెడ్డి కి యావత్ ఆంధ్రరాష్ట్రప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందని దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఇంటి వద్దకే వైద్యాన్ని తీసుకుని వస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని ఇటువంటి జగనన్న సురక్ష అనే కార్యక్రమం బహుశా భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కాలేదని దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. అలాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విజనరీ ఉన్న నాయకుడు యావత్ ఆంధ్రరాష్ట్రప్రజల మన్ననలు పొందిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. అవ్వ తాతలకు, వితంతు సోదరీమణులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 3000 రూపాయలు చేస్తూ తీసుకున్న నిర్ణయం గొప్పది ముసలి వయస్సులో అవ్వ తాతలకు, వితంతు సోదరీమణులకు వచ్చే పెన్షన్ యే వాళ్ల జీవనాధారం కావున అవ్వ తాత వితంతువుల కళ్లలో ఆనందాన్ని నింపిన మనస్సున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నారని వైయస్ఆర్ సి పి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి దివ్యాంగుల పెంపుపై ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడం విస్మయానికి గురి చేసిందని వై యస్ఆర్ సి పి దివ్యాంగుల విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర జనాభాలో 4% గా ఉన్న అంటే దాదాపు 20 లక్షల మంది కలిగిన అత్యంత వెనుకబడిన వర్గం దివ్యాంగుల వర్గం. ఈ రోజుల్లో అన్ని రేట్లు పెరిగిన పరిస్థితిలో వచ్చే మూడు వేల రూపాయల పెన్షన్ సరిపోక నానా అవస్థలు పడుతున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఈ విషయాన్ని గమనించి దివ్యాంగుల పెన్షన్ 5000 రూపాయలకు పెంచాలని తద్వారా న్యాయం చేయాలని దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి మనవి చేసారు. 90% దివ్యాంగులు మొదటి నుంచి వైయస్ కుటుంబానికి వీర విధేయులు జగనన్న అభిమానులు ఈ వర్గానికి కూడా తీపి కబురు చెప్పాలని, చెపుతారని ఆశిస్తూ యవత్ దివ్యాంగుల తరపున దొంతిరెడ్డి గోపాల్ రెడ్డి మనవి చేసారు.

# రెడ్డి సేవా సంఘం వారిసహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు



**శ్రీచక్ర, మార్కాపురం**

రెడ్డి సేవా సంఘం స్థాపించి 5 సంవత్సరాలు అయిన సందర్భంగా ఈరోజు మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో రెడ్డి సంఘం స్థాపించిన ఈ ఐదేళ్లలో పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల, పెద్దల ఆదరభిమానాలు పొందుతూ మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ అయినటువంటి శ్రీ గుంటక సుబ్బారెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ శ్రీ గుంటక సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పేదవారికి దుప్పట్లు పంచడం జరిగింది ఇలాగే ప్రతి ఒక్కరు వాళ్ళు ఏదైనా శుభకార్యము బర్త్డే కానీ మ్యారేజ్ డే కానీ ఇలాంటి కార్యక్రమాలకు పార్టీలకు ఖర్చు పెట్టకుండా ఎంత ఎంతో కొంత పేదవారికి సాయం చేస్తే బాగుంటుందని నా యొక్క అభిప్రాయం దయచేసి అందరూ అలాగా ఆలోచించవలసిందిగా మరి మరి కోరుకుంటున్నాను,తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం,స్వతంత్రం కోసం పోరాడి వీరమరణం పొందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం మరియు నిరుపేద రెడ్డి బాలికలకు హాస్టల్ వసతి గృహము మరియు రెడ్డి భవనము ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణ వెంకట నరసింహారెడ్డి, బట్టగిరి శివారెడ్డి, జీవీ నారాయణవ పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

**అమరావతి,అక్టోబర్13(శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితిపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని వెల్లడి చేయకుండా ప్రభుత్వ వైద్యులపై పోలీసులు ఒత్తిడి పెట్టారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నేతల సమావేశమయ్యారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై తెలుగుదేశం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు సొంత డాక్టర్లను ఇప్పటి వరకు ప్రభుత్వం ఎందుకు సంప్రదించ లేదని ప్రశ్నించారు. చంద్రబాబు ఆరోగ్యం సరిగా లేదని డాక్టర్లు చెబుతామన్నా.. వద్దని పోలీసులు ఒత్తిడి తెచ్చారన్నారు.

# సమంతకు స్పెషల్ గిఫ్ట్ పంపిన నయన్..

దక్షిణాది చిత్ర పరిశ్రమలో లేడి సూపర్ స్టార్‌గా నయనతార పేరు పొందింది.వరుస సినిమాలతో నయన్ ప్రస్తుతం బిజీ గా వుంది. అలాగే సమంత కూడా స్టార్ హీరోయిన్‌గా అద్భుతంగా రాణిస్తోంది.ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు దక్షిణాది చిత్ర పరిశ్రమలో మంచి క్రేజ్ ను సంపాదించుకున్నారు. అంతేకాకుండా నార్త్ సినీ ఇండస్ట్రీలో కూడా బాగానే రాణిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ తో సమంత బాగా క్రేజ్ తెచ్చుకుంటే.. జవాన్ మూవీతో ఆరంభంలోనే బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది నయనతార. అయితే వీరిద్దరూ రియల్ లైఫ్‌లో చాలా మంచి స్నేహితులు అనే విషయం తెలిసిందే.తాజాగా సమంతకు నయనతార స్పెషల్ గిఫ్ట్ పంపించి సర్‌ప్రైజ్ ఇచ్చింది. హీరోయిన్లు ఈ మధ్య కాలంలో సినిమాలకే పరిమితం కాకుండా పలు వ్యాపారాలు మరియు సినిమాలు నిర్మించడం చేస్తున్నారు. అలా నయనతార కూడా సొంతంగా వ్యాపారం చేస్తోంది. ఇటీవలే తన కొత్త వెంచర్‌ను ప్రారంభించింది నయన్. 9 స్కిన్ అనే బ్యూటి కేర్ ప్రొడక్ట్స్ ఉత్పత్తుల సంస్థను ఆమె స్టార్ట్ చేసింది. దీనికి సంబంధించిన కాస్మొటిక్స్ ఇండియాతోపాటు మలేషియా మరియు సింగపూర్‌లలో కూడా అమ్ముతున్నారు.అది కొత్త కంపెనీ కావడంతో నయన్ వాటిని బాగానే ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగానే తన స్నేహితురాలికి నయనతార 9 స్కిన్ నుంచి బేస్ క్రీమ్ కాస్మొటిక్స్ గిఫ్టుగా పంపి ఆశ్చర్యపరిచింది. ఈ విషయాన్ని తన ఇన్ స్టా గ్రామ్ అకౌంట్ ద్వారా సమంత తెలియజేసింది ఈ ఉత్పత్తులు ఎంతో అమేజింగ్‌గా ఉన్నాయి. వీటిని వాడేందుకు చాలా ఉత్సాహంగా ఉంది. థ్యాంక్యూ నయనతార. 9 స్కిన్‌కి ఆల్ ది వెరీ బెస్ట్ అని సమంత తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో రాసుకొచ్చింది.అయితే, తన ఫ్రెండ్‌షిప్ కొద్ది సమంతకు నయన్ గిఫ్ట్ పంపినా.. అది కూడా తన ప్రొడక్ట్ ప్రచారంలో భాగం కావడంతో ఇలా కూడా గిఫ్టు ఇస్తారా అని నెటిజన్లు వివిధ కామెంట్స్ పెడుతున్నారు.



# అన్ని రకాల ఎమోషన్స్ ఉన్నాయి

'అక్కడొకడుంటాడు' ఫేమ్ శివ కంఠమనేని హీరోగా నటించిన హై ఓల్టేజ్ యాక్షన్ డ్రామా 'మధురపూడి గ్రామం అనే నేను'. మల్లి దర్శకత్వం వహించగా, క్యాథలిన్ గౌడ హీరోయిన్గా నటించారు. ముప్పా వెంకయ్య చౌదరి సారథ్యంలో జి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కేఎస్ శంకర్ రావు, ఆర్. వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. ఈనెల 13న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో శివ కంఠమనేని మీడియాతో మాట్లాడుతూ, 'నేను హీరోగా నటించిన 'అక్కడొకడుంటాడు'చిత్రం బి, సి సెంటర్లలో బాగా ఆడింది. ఆ సినిమాలోని ఓ పోస్టర్ను ఈ మూవీ డైరెక్టర్ మల్లి చూశారు. తను రాసుకున్న కథకు నేను అయితే సెట్ అవుతానని అనుకున్నారు. ఇది రెగ్యులర్ హీరోలు చేసే కథ కాదని, నేను అయితే బాగుంటానని నన్ను అప్రోచ్ అయ్యారు. ఇందులో నేను సూరి అనే పాత్రను పోషించాను. సూరి, బాబ్జీ.. దుర్యోధనుడు, కర్ణుడు లాంటి పాత్రలు. బాబ్జీ పొలిటికల్గా ఎదగడానికి సూరి చేసిన పనులేంటి? ఫ్రెండ్ కోసం సూరి ఎంత దూరం వెళ్తాడు?, ఈ మధ్యలో ప్రేమ కథ ఎలా మొదలైంది? అనేవి చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఈ



సినిమాలోని పాత్ర కోసం మెథడ్ యాక్టింగ్ చేయాల్సి వచ్చింది. సూరి పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం అనేది కూడా కష్టమైన పనే.. అలాగే పాత్ర కోసం ఒంగోలు యాసను కూడా ట్రై చేశాం. ఇది ఊరికి సంబంధించిన కథ. 'నా శరీరం ఎప్పుడూ పచ్చగా ఉండదు.. అప్పుడప్పుడు మనషుల రక్తంతో తడిసి ఎర్రగా అవుతుంది' అని ఊరు తన కథను చెబుతుంటుంది. ఒక ఊరి ఆత్మ కథలా అనిపిస్తుంది. పూర్తిగా విలేజ్లో జరిగే కథ ఇది. గ్రామంలో జరిగే అన్ని రకాల సంఘటనలు, అన్ని ఎమోషన్స్ను చూపించాం. కథకి తగ్గట్టు ఈ సినిమాలోని ఆర్ఆర్ని మణిశర్మ అద్భుతంగా చేశారు.

# మంచి లాంఛింగ్ సినిమా దొరికింది

సౌత్ లో తనకు మంచి లాంఛింగ్ సినిమా దొరికిందని ఆనందంగా చెబుతోంది నుపుర్ సనన్. కృతి సనన్ చెల్లెలిగా చాలామందికి తెలిసిన ఈ బ్యూటీ, ఇకపై తనను టైగర్ నాగేశ్వరరావు హీరోయిన్ గా గుర్తుపెట్టుకుంటారని అంటోంది.ఈ సినిమా చేయడం తన అదృష్టం అంటోంది. "మాస్ మహారాజా రవితేజ సినిమాలో చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అభిషేక్ అగర్వాల్ ప్రొడక్షన్. ఇప్పటికే కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్ ఇండియా విజయాలు ఇచ్చారు. ఇది నాకు మంచి లాంచింగ్ ప్రాజెక్ట్ అవుతుందని భావించాను. అలాగే దర్శకుడు వంశీ. ఈ పాత్ర కోసం దాదాపు 200 మందిని ఆడిషన్స్ చేశారని తెలిసింది. ఈ పాత్రకు నేను యాప్ట్ గా ఉంటానని ఆయన బిలీవ్ చేయడం నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది." ఇలా తనకు మంచి హీరో, బ్యానర్, దర్శకుడు సెట్ అయ్యాయని చెప్పుకొచ్చింది నుపుర్ సనన్.



రవితేజ నటించిన సినిమాలన్నీ చూశానంటున్న ఈ బ్యూటీ.. రవితేజ సపోర్ట్ ను మరిచిపోలేనంటోంది. "రవితేజ నటించిన దాదాపు అన్ని సినిమాలు చూశాను. రవితేజ ఒరిజినల్ విక్రమ్ రాథోడ్. రవితేజ యాక్టింగ్ అమేజింగ్. ఆయన కామిక్ టైమింగ్ అద్భుతంగా ఉంటుంది. మాస్ మహారాజా టైటిల్ రవితేజ గారికి యాప్ట్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఆయన హిందీ చాలా అద్భుతంగా ఉంటుంది. షూటింగ్ లో చాలా సపోర్ట్ చేశారు. ఆయన వలన నాకు లాగ్వేంజ్ సమస్య ఎదురుకాలేదు." అక్క కృతి సనన్ జర్నీ కూడా తెలుగు నుంచే ప్రారంభమైందని, ఇప్పుడు తన ప్రయాణం కూడా టాలీవుడ్ నుంచే మొదలైందని చెప్పుకొచ్చిన నపురు.. తాము సిస్టర్స్ అయినప్పటికీ, తమ ఇద్దరి అభిరుచులు వేర్వేరు అంటోంది. అక్క తనకు ఎలాంటి సలహాలు ఇవ్వలేదని చెప్పుకొచ్చింది.

# ప్రేమ విమానం రివ్యూ

హీరో సంతోష్ శోభన్ తమ్ముడు సంగీత్ శోభన్ హీరోగా తెరకెక్కిన చిత్రం ప్రేమ విమానం. శాన్వీ మేఘన హీరోయిన్. అనసూయ మరో ప్రధాన పాత్ర చేసింది. జీ 5లో అక్టోబర్ 12 నుండి స్ట్రీమ్ అవుతుంది. ఇక సినిమా చూసిన ఆడియన్స్ ట్విట్టర్ వేదికగా తమ అభిప్రాయం తెలియజేస్తున్నారు. ప్రేమ విమానం ఎలా ఉందో చూద్దాం.. ప్రేమ విమానం మూవీ 1990లలో జరిగిన పీరియాడిక్ ఎమోషనల్ డ్రామా అని చెప్పొచ్చు. అప్పుల బాధ భరించలేక అనసూయ భర్త ఆత్మహత్య చేసుకుంటాడు. కటిక పేదరికంలో అనసూయ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తుంది. అదే సమయంలో ఆమె ఇద్దరు కుమారులకు విమానం అంటే పిచ్చి. ఒక్కసారైనా ఎక్కాలనే ఆశ. మరోవైపు పక్క గ్రామంలో సంగీత్ శోభన్, శాన్వీ మేఘన ప్రేమ కథ నడుస్తుంది. ఇంట్లో వాళ్ళు బయట సంబంధాలు చేస్తున్న క్రమంలో ఇద్దరూ దుబాయ్ పారిపోవాలి అనుకుంటారు. అనసూయ దాచుకున్న డబ్బులతో పిల్లలు విమానం ఎక్కాలని పారిపోతారు.. ఈ రెండు కథలకు లింకేంటి? విమానం ఎక్కాలన్న పిల్లల కోరిక తీరిందా? సంగీత్-శాన్వీ దుబాయ్ పారిపోయి పెళ్లి చేసుకున్నారా లేదా? అనేది కథ. ఈ మూవీ ప్రధానంగా మూడు రకాల ఎమోషన్స్ తో సాగుతుంది. అలాగే రెండు వేర్వేరు కథలను లింక్ చేసి చెప్పే ప్రయత్నం జరిగింది.ప్రేమ విమానం మంచి చిత్రం. భావోద్వేగాలు పండాయి. అనసూయ నటన, పిల్లలతో ఎమోషనల్ సీన్స్ వర్క్ అవుట్ అయ్యాయని అంటున్నారు. వెన్నెల కిషోర్ పంతులు పాత్రలో సినిమాకు హైలెట్ గా నిలిచాడు. విమానం గురించి పిల్లల సందేహాలు, ఆయన సమాధా నాలు నవ్వులు పూయిస్తాయని అంటున్నారు. మరోవైపు సంగీత్ శోభన్-శాన్వీ లవ్ ట్రాక్ మెప్పిస్తుంది. అయితే ఎమోషన్స్ పూర్తి స్థాయిలో వెండితెరపై ఆవిష్కృతం కాలేదు. రెండు కుటంబాల కథల్లో ఏదీ బలంగా ప్రేక్షకుడిని కదిలించలేదని అంటున్నారు. అందులోనూ కొత్తదనం లేదని కథ అంటున్నారు.



# సైంధవ్ టీజర్‌కు ముహూర్తం ఫిక్స్

టాలీవుడ్ స్టార్ సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్, టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబోలో రాబోతున్న తాజా చిత్రం సైంధవ్ గురించి అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు చిత్రబృందం వెల్లడిస్తూనే ఉంది. ఈ సినిమాకు సంబంధి,ంచిన పోస్టర్, గ్లింప్స్ ను చూస్తుంటేనే సైంధవ్ చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగిపోతున్నాయి. అయితే తాజాగా ఈ చిత్రబృందం మరో అదిరిపోయే అప్ డేట్ ఇచ్చింది. ఈరోజు సాయంత్రం 4 గంటల 5 నిమిషాలకు సినిమా నుంచి పెద్ద అప్ డేట్ రాబోతుందంటూ ప్రకటించింది. అందులో ఏముందంటే..? ఈరోజు డైరెక్టర్ శైలేష్ కొలను ఇచ్చిన అప్ డేట్ లో సైంధవ్ సినిమాకు సంబంధించిన టీజర్ ను అక్టోబర్ 16వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. చంద్రప్రస్థనగరం ప్రతిష్టాత్మకమైన మిషన్ తో మీకోసం ఎదురు చూస్తోందని అనే క్యాప్షన్ కూడా ఇచ్చారు. ఈ పోస్టర్ లో విక్టర్ వెంకటేష్ చాలా స్టైలిష్ లుక్ లో కనిపిస్తున్నారు. చేతిలో గన్ పట్టుకొని వైల్డ్ లుక్ తో అభిమానుల్ని ఉర్రూతలూగిస్తున్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. వెంకటేష్ హీరోగా రాబోతున్న 75వ సినిమా సైంధవ్ ను భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్నారు. అలాగే వెంకీ మామ నటిస్తున్న మొదటి పాన్ ఇండియా చిత్రం కూడా ఇదే కావడం గమనార్హం. ఈ సినిమాలో జెర్సీ ఫేమ్ శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్ గా నటిస్తుండగా... రుహానీ శర్మ, ఆండ్రియా జెర్మియా జయప్రకాష్ లు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు నవాజుద్దీన్ సిద్ధిక్ ఈ సినిమా లో విలన్ గా.. విక్టరీ వెంకటేష్ ను ఢీకొట్టబోతున్నారు. అలాగే తమిళ హీరో ఆర్య కూడా ఓ సినిమాలో కీలక పాతర్ పోషించబోతున్నట్లు తలుస్తోంది. సంక్రాంతి కానుకగా ఈ సినిమాను వచ్చే ఏడాది జనవరి 13వ తేదీన గ్రాండ్ గా రిలీజ్ చేయనున్నారు.



# భగవంత్ కేసరి సినిమాలో నవ్వించేది నేనే

నందమూరి బాలకృష్ణ, అనీల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తోంది భగవంత్ కేసరి సినిమా. ఈ సినిమాలో చాలా ప్రత్యేకతలున్నాయి. అందులో ఒకటి కాజల్ అగర్వాల్ రీఎంట్రీ. ఈ సినిమాతో ఆమె టాలీవుడ్ లో రీఎంట్రీ ఇస్తోంది. అంతేకాదు, ఈ మూవీలో కామెడీ పండించే బాధ్యత కూడా తనే తీసుకుంది."భగవంత్ కేసరి సినిమాలో మెయిన్ హ్యూమర్ వచ్చేది నేను పోషించిన కాత్యాయని పాత్ర నుంచే. నాకు కామెడీ అంటే చాలా ఇష్టం. నా ఫేవరెట్ జానర్ కూడా అదే. అనీల్ రావిపూడి మార్క్ టిపికల్ కామెడీ నా క్యారెక్టర్ తో పండుతుంది. సెట్స్ లో నా పాత్రను బాగా ఎంజాయ్ చేశాను. బాలయ్యతో నా కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది."ఇలా భగవంత్ కేసరి సినిమాలో తన పాత్ర చాలా సరదాగా ఉంటుందనే విషయాన్ని బయటపెట్టింది కాజల్ అగర్వాల్. తొలిసారి బాలకృష్ణతో కలిసి నటించిన ఈ ముద్దుగుమ్మ, బాలయ్య ఎనర్జీకి ఫిదా అయిపోయింది. సెట్స్ లో బాలయ్య ఉంటే చాలని, అన్ని పనులు ఆటోమేటిగ్గా అయిపోతాయని అంటోంది. ఇన్నాళ్లూ బాలయ్యతో నటించలేకపోయాననే బాధను కూడా వ్యక్తం చేసింది. ఈ సినిమాలో బాలయ్యకు కూతురు వరస పాత్రలో నటించింది మరో హీరోయిన్ శ్రీలీల. ఆమె గురించి మాట్లాడుతూ.. పక్కా ప్లానింగ్ తో, భయంకరమైన హార్డ్ వర్క్ తో శ్రీలీల దూసుకుపోతోందని తెలిపింది. దసరా కానుకగా థియేటర్లలోకి వస్తోంది భగవంత్ కేసరి. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.



Printed and Published and Owned by **K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **Phone No. 9491789892, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**